జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | గురువారం 3 జూలై 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



## నాకు ఇంకేం ఆప్షన్ ఉంది చెప్పండి?

- డీకేఎస్ ఆసక్తికర వ్యాఖ్యలు
- బీజేపీ, జేడీఎస్‌ల సెటైర్లతో అది జరగొచ్చని జోరుగా ప్రచారం
- కర్ణాటకలో ముఖ్యమంత్రి త్వరలోనే మారతారంటూ ఊహాగానాలు
- "నన్ను సీఎంగా చేయాలని నేరు ఎవరినీ కోరలేదు
- నాకు మద్దతుగా మాట్లాడమని ఎవరినీ పురమాయించలేదు

2



## హిమాచల్‌ప్రదేశ్‌కు కేంద్రం సవతితల్లి ట్రీట్‌మెంట్


- ఆ రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధుల మంజూరులో కేంద్రం తాత్సారం చేస్తోంది
- భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటంతో 2023లో హిమాచల్‌ప్రదేశ్‌కు భారీ నష్టం వాటిల్లింది
- హిమాచల్‌ప్రదేశ్‌లో పరిస్థితులను చక్కదిద్దేందుకు కాంగ్రెస్ పార్టీ రూ.4,500 కోట్లు ఇచ్చింది
- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే

2

## రాయలసీమ హార్టికల్చర్

# హబ్‌గా కుప్పం

- ఇప్పటికే రూ.125.13 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి
- గ్యాస్ కనెక్షన్ల నుంచి సౌర విద్యుత్ వరకు..
- కుప్పంలో సంక్షేమ కార్యక్రమాలు శు భారంభం
- శాశ్వతంగా విద్యుత్ ఛార్జీలు చెల్లించే పనిలేకుండా ప్రతి ఇంట్లో సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు
- కుప్పం రూపులేఖలు మార్చబోతున్నాం
- రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా నియోజకవర్గం నిలవబోతోంది
- "అభివృద్ధి, సంక్షేమం రెండూ సమానంగా ఉండాలి
- సంపద సృష్టించి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలి.



**చిత్తూరు/కుప్పం**

కుప్పంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం బెంగళూరు నుంచి కుప్పం చేరుకున్న సీఎంకు జిల్లా, కుప్పం నియోజకవర్గ నేతలు, కలెక్టర్ సహా ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఆపై కుప్పంలో పలు కార్యక్రమాలను ప్రారంభించిన సీఎం.. శాంతిపురం మండలం తుంశి వద్ద ఏపీ మోడల్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొన్నారు. స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా మొత్తం రూ.1292.74 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి, సంక్షేమ, ప్రత్యేక పథకాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటిలో ఇప్పటికే రూ.125.13 కోట్ల విలువైన అభివృద్ధి - మిగతా3లో



## ఇదంతా రాజకీయ డ్రామా

- భారాస ఉనికి కోసమే తెరపైకి బనకచర్ల అంశం
- మిగతావాళ్లు ఆయన ట్రాప్‌లో పడి మాట్లాడుతున్నారు.
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ అంశంపై ఎక్కడా మాట్లాడటం లేదు
- బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకి ఏ విధమైన నష్టమూ జరగదు.

3

## కోవిడ్19 వ్యాక్సిన్ వల్ల గుండెపోటు

- ఆకస్మిక మరణాలకు.. కొవిడ్ టీకాలకు సంబంధం లేదు..
- స్పష్టం చేసిన ఐసీఎంఆర్-ఎయిమ్స్ స్టడీ..!
- భారత వైద్య పరిశోధనా మండలి ఎయిమ్స్ సంయుక్తంగా అధ్యయనం
- కరోనా మహమ్మారి తర్వాత 40 ఏళ్లలోపు వయస్సు ఉన్నవారిలో హార్ట్ ఎటాక్స్ పెరిగినట్లు నివేదికలు

2






## సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణకు చర్యలు

- రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత
- అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు
- జైళ్లలో గత ఐదేళ్లుగా కనీసం సీసీ కెమెరాలు కూడా పని చేయని పరిస్థితి ఉంది
- గ్రామస్థాయి నుంచి దాదాపు లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యం

3

# అండగా ఉంటాం

## సింగయ్య, జయవర్ధన్ కుటుంబాలకు వైఎస్ జగన్ భరోసా


## పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని, ఆదుకుంటాం

- తొలుత చీలి సింగయ్య భార్య లూర్దు మేరీ, పిల్లలు, ఇతర కుటుంబ సభ్యులు జగన్‌ను కలిశారు.
- సత్తెనపల్లికి చెందిన పాపసాని వెంకట జయవర్ధన్‌రెడ్డి గుండెపోటుకు గురై మృతి చెందిన సంగతి తెలిసిందే
- ఈ కుటుంబానికి కూడా వైఎస్సార్‌సీపీ అండగా నిలిచింది.



**తాడేపల్లి**

తన రెంటపాళ్ల పర్యటనలో మృతి చెందిన చీలి సింగయ్య, పాపసాని వెంకట జయవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి ఆ రెండు కుటుంబాలను రప్పించుకున్న ఆయన.. పార్టీ తరపున అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. తొలుత చీలి సింగయ్య భార్య లూర్దు మేరి, పిల్లలు, ఇతర కుటుంబ సభ్యులు జగన్‌ను కలిశారు. ఇప్పటికే ఆ కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అండగా నిలిచింది. రూ.10 లక్షల ఆర్థిక సాయం కూడా అందజేసింది. ఈ తరుణంలో సింగయ్య కుటుంబ సభ్యులను ఓదార్చిన వైఎస్ జగన్.. పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని, ఆదుకుంటామని - మిగతా3లో



## షేక్ హసీనాకు ఆరు నెలల జైలు శిక్ష

- ఆడియో లీక్ వ్యవహారంలో.. ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ కోర్టు ధిక్కరణ కింద ఆమెకు ఈ శిక్ష విధించిందని సమాచారం.
- గత ఏడాది అక్టోబర్‌లో షేక్ హసీనా.. రాజకీయ నాయకుడు షకీల్ అకాండ్ బుల్బుల్ మధ్య జరిగిన ఫోన్ సంభాషణ లీక్
- ఆమెతో పాటు అప్పటి నేతలు, సలహాదారులు, సైనికాధికారులపై నేరారోపణలు నమోదు

2

## మధ్యతరగతి ప్రజలకు జీఎస్టీ రిలీఫ్

- ఆ వస్తువులపై పన్ను తగ్గించే యోచనలో కేంద్రం..?
- నిత్యావసర వస్తువులపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) భారాన్ని తగ్గించాలని యోచనలో కేంద్రం
- ఈ మార్పుల వల్ల ప్రభుత్వ ఖజానాపై సుమారు రూ. 40,000 కోట్ల నుంచి రూ. 50,000 కోట్ల భారం పడొచ్చని అంచనా.

2

## 'బాబు అనుకూల మీడియానే జగన్ బలం చూసింది.. ఒప్పుకుంది'

- పార్టీ కోసం పనిచేసిన వారికి తప్పకుండా ప్రాధాన్యం ఉంటుందని హామీ
- ఇదే సమయంలో చంద్రబాబు మోసాలను ప్రజల్లో ఎండగట్టాల్సిన బాధ్యత వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై ఉంది
- పెన్షన్లు పెంచామని చంద్రబాబు చెప్పుకుంటున్నారు
- దీనిపై ప్రజలే సమాధానం చెబుతారు : ఎంపీ వైవీ సుబ్బారెడ్డి.



# సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టూ డోర్ కార్యక్రమంలో పాల్గొన్న...ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 2** బూసరాజుపల్లి తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు "సుపరిపాలన తొలిఅడుగు" ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ప్రారంభం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొరగం శ్రీనివాసులు నాయకులు, కార్యకర్తలతో కలిసి కరపత్రాలు ఆవిష్కరణ చేసిన అనంతరం డోర్ టూ డోర్ కార్యక్రమంలో భాగంగా నేరుగా ప్రజల వద్దకు వెళ్ళి కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించటం జరిగింది. తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 15 వేలు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్ధులు, వితంతువులకు 4 వేలు, దివ్యాంగులకు 6 వేలు, కిడ్నీ, కాలేయం, తలసిమియా బాధితులకు 10 వేలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15 వేలు, దీపం పథకం ద్వారా ప్రతి ఒక్కరికి ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, 16, 347 డీఎస్సీ ఉద్యోగాలు, పోలీస్ శాఖలో నియామకాలు, అదేవిధంగా ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చి ప్రజలను ఆర్థికంగా అభివృద్ధిగా చేయడమే కాకుండా రాష్ట్రం అభివృద్ధి చేయటం, ఉపాధి కల్పన దిశగా కూటమి ప్రభుత్వం సుపరిపాలన లో దూసుకు వెళ్తుందని అన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ అమలు చేయటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు అనపర్తి వెంకటనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సొంబాబు, పారేపల్లి నరేష్, అమరవరపు అశోక్, బొడ్డు కృష్ణ, జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ యంత్రప్రగడ శ్రీనివాస్, ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు మడకం రామకృష్ణ, ఐటిడిపి ఏలూరు జిల్లా అధ్యక్షుడు శావిలి సుభాష్ చంద్రబోస్, ఏలూరు జిల్లా టెలికాం అడ్వైజరీ డైరెక్టర్ షేక్ సుభాని, ఆకుల అరుణ,చింతల వెంకటరమణ, పెంద్యాల రమాదేవి ,యానమదల ప్రసాద్, బాబీ,ఆలపాటి పాణికిషోర్,ఆకుల రాజా,ఉండవల్లి కిరణ్ బాబు, అఖిల్,గద్దె సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ బాజీ, గణపతి,నగేష్, వీర్రాజు,ఉప్పుటి వెంకట్రావు,కేరం వెంకటేశ్వరావు, బడిశా ముత్యాలరావు,కోటిపల్లి ముత్యాలరావు, శ్రీనివాస్ చౌదరి,పైదా వసంతరావు తదితరులు పాల్గొన్నారు.సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టూ డోర్ కార్యక్రమంలో పాల్గొన్న...ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 2 బూసరాజుపల్లి తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు "సుపరిపాలన తొలిఅడుగు" ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ప్రారంభం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొరగం శ్రీనివాసులు నాయకులు, కార్యకర్తలతో కలిసి కరపత్రాలు ఆవిష్కరణ చేసిన అనంతరం డోర్ టూ డోర్ కార్యక్రమంలో భాగంగా నేరుగా ప్రజల వద్దకు వెళ్ళి కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించటం జరిగింది. తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 15 వేలు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్ధులు, వితంతువులకు 4 వేలు, దివ్యాంగులకు 6 వేలు, కిడ్నీ, కాలేయం, తలసిమియా బాధితులకు 10 వేలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15 వేలు, దీపం పథకం ద్వారా ప్రతి ఒక్కరికి ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, 16, 347 డీఎస్సీ ఉద్యోగాలు, పోలీస్ శాఖలో నియామకాలు, అదేవిధంగా ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చి ప్రజలను ఆర్థికంగా అభివృద్ధిగా చేయడమే కాకుండా రాష్ట్రం అభివృద్ధి చేయటం, ఉపాధి కల్పన దిశగా కూటమి ప్రభుత్వం సుపరిపాలన లో దూసుకు వెళ్తుందని అన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ అమలు చేయటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు అనపర్తి వెంకటనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సొంబాబు, పారేపల్లి నరేష్, అమరవరపు అశోక్, బొడ్డు కృష్ణ, జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ యంత్రప్రగడ శ్రీనివాస్, ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు మడకం రామకృష్ణ, ఐటిడిపి ఏలూరు జిల్లా అధ్యక్షుడు శావిలి సుభాష్ చంద్రబోస్, ఏలూరు జిల్లా టెలికాం అడ్వైజరీ డైరెక్టర్ షేక్ సుభాని, ఆకుల అరుణ,చింతల వెంకటరమణ, పెంద్యాల రమాదేవి ,యానమదల ప్రసాద్, బాబీ,ఆలపాటి పాణికిషోర్ ,ఆకుల రాజా, ఉండవల్లి కిరణ్ బాబు, అఖిల్,గద్దె సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ బాజీ, గణపతి,నగేష్, వీర్రాజు,ఉప్పుటి వెంకట్రావు, కేరం వెంకటేశ్వరావు, బడిశా ముత్యాలరావు,కోటిపల్లి ముత్యాలరావు, శ్రీనివాస్ చౌదరి,పైదా వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళు

**రాష్ట్ర మంత్రి నిమ్మల**

**కూటమి సుపరిపాలనతో ప్రతి ఇంటికి లబ్ధి**

**ఏడాది సుపరిపాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రజలు**






ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, జులై 2 : అభివృద్ధి, సంక్షేమమే రెండు కళ్ళుగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందించిన ఏడాది సుపరిపాలనతో ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ప్రభుత్వ చేపట్టిన సుపరిపాలనపై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం పాలకొల్లు మండలం తిల్లపూడిలో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లారు. ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు తమకు పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని ప్రధానంగా తల్లికి వందనం కింద పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి 13వేలు చొప్పున , ఉచిత గ్యాస్ సిలిండర్, పెంచిన పెన్షన్ సొమ్ము, గుంతలు లేని రోడ్లు వంటివి అమలు జరిగాయని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరింది అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో నేటి కూటమి ప్రభుత్వంలో ఏడాది పాలన తీరును బేరిజు వేసుకుంటూ కూటమి ప్రభుత్వ పనితీరును మెచ్చుకుంటున్నారన్నారు .వైసీపీ ప్రభుత్వంలో పెన్షన్ వెయ్యి రూపాయల పెంపు ఐదేళ్ల పట్టగా నేడు ఒకేసారి పెంచి అందజేశామన్నారు. వృద్ధులు, వితంతువులకు వెయ్యి రూపాయలు, దివ్యాంగులకు మూడు వేలు, పది వేలు చొప్పున పెంచి అందిస్తున్నామన్నారు. నాడు విధ్వంసం పాలన సాగితే నేడు నిర్మాణ దిశగా పయనిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు ఆశీర్వదించాలని... ప్రజల రుణం తీర్చుకునే విధంగా సేవకునిగా పని చేస్తానని మంత్రి రామానాయుడు తెలిపారు. ముందుగా మంత్రి రామానాయుడు కు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, నాయకులు కోడి విజయభాస్కర్, పాముల రజిని కుమార్, ఇంటి శ్రీరాములు,కామిశెట్టి అయ్యప్ప నాయుడు, నడపన జగపతి నీలం నారాయణమూర్తి, నడపడన నరసింహస్వామి, బోడపాటి కాశీ విశ్వనాథం , బొబ్బనపల్లి రంగారావు, బల్ల, పీతల శ్రీనివాసు, నడపన పురుషోత్తం ( బాబ్జి ) బొబ్బనపల్లి నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు

# మీ ఆటలు కట్టి పెట్టండి

**మేము సాగనివ్వం, తెదేపా సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు...**



( ప్రజా జ్యోతి రిపోర్టర్ ) జూన్ 02 వెల్దుర్తి మండలంలోవర్గాలు సృష్టిస్తే తాటతీస్తాం వైసిపి మాయలోనుండి అధికారులు బయటికి రావాలి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి వివరించండి సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరు పొందాలి కూటమిలో కోవర్టు ఆటలు ఇక చెల్లవు అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ సర్పంచులకు కూటమిలోని కొందరు వారికి వత్తాసు పలుకుతూ మద్దతుగా నిలిచి పర్సంటేజీలకు లాలూచీపడి అధికారుల వద్ద వారి పనులు చేయించడం సరియైన పద్ధతి కాదన్నారు. మండలంలో కొందరు వర్గాలు సృష్టిస్తూ కూటమికి చెడ్డ పేరు తీసుకొచ్చే వారిని బట్టలూడదీసి కొడతానని ఘాటు హెచ్చరికలు చేశారు కొందరు అధికారులు పార్టీలో కష్టపడిన వారిని కాకుండా ఇతరులకు ప్రాధాన్యత ఇస్తున్నారని వారి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అధికారుల తీరు మారకపోతే వారిని ఇంటికి పంపడం తప్పదన్నారు. వెల్దుర్తి పట్టణంలో కొందరు కావాలని నీటి ఎద్దడిని సృష్టించి ఎమ్మెల్యేకు చెడ్డ పేరు తెచ్చే విధంగా చూస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన సర్పంచ్ తాగినీటి విషయంలో రాజకీయం చేస్తే కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ప్రజలను ఇబ్బంది పెట్టే విషయంలో ఎవరు నాటకాలు ఆడిన ఆడిస్తున్న చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. పార్టీ నాయకులు బూతు కన్వీనర్లు యూనిట్ ఇన్చార్జులు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించి చరవాణిలో నమోదు చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం పథకం, తల్లికి వందనం, డీఎస్సీ నియామకాలు, అన్న క్యాంటీన్ లను ఏర్పాటు చేశారన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేయబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బలరాం గౌడ్, టిడిపి యువత అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, బోగోలు సర్పంచ్ అమర్నాథ్ గౌడ్, కలుగొట్ల సర్పంచ్ మద్దిలేటి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూర్య ఘర్ పథకం నమోదు పెంచండి:

**కలెక్టర్ వెంకట మురళి**






**బాపట్ల జూలై 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సూర్య ఘర్ పథకాన్ని ప్రజలలో విస్తృతంగా విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మండల స్థాయి అధికారులతో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో తెలిపారు. సౌర విద్యుత్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచుతూ, లబ్ధిదారుల ఎంపిక, దరఖాస్తుల నమోదు, రుణ సదుపాయాలపై సెర్ప్, మెప్మా సిబ్బంది సమర్థవంతంగా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. చుండూరు, చీరాల, చినగంజాం మండలాల్లో పథకం అమలుపై సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, కొరిశపాడు, యద్దనపూడి మండలాల్లో పురోగతి లేదు అని అసహనం వ్యక్తం చేశారు. రహదారుల వెంట చెత్తను డంప్ చేయడం, కాల్చడం వంటి చర్యలపై తీవ్రంగా స్పందించిన ఆయన, నిబంధనల ప్రకారం చెత్త నిర్వహణ జరగకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. తడి,పొడి చెత్తను ఇంటి స్థాయిలోనే వేరు చేయాలని సూచించిన కలెక్టర్, చెత్తను సంపదగా మార్చే దిశగా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, ఈఓపీఆర్డీలు, సెర్ప్, మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన వెంకట్ సురేష్.



**పోడూరు / ఆచంట,జులై 2,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీల్లో భాగంగా స్వయం శక్తితో మహిళలు ఎదిగేందుకు ప్రభుత్వం ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ ఇస్తుందని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు వెంకట్ సురేష్ అన్నారు.ఆచంట మండలం వల్లూరు లో వెనుకబడిన తరగతుల సహకార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ( ట్రైలరింగ్ ) శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ప్రభుత్వ అందిస్తున్న అవకాశాన్ని మహిళలు అందిపుచ్చుకుని 75% హాజరు ఉన్న మహిళలకు ప్రభుత్వం ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణమోహన్ , ఆచంట ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, వైస్ ఎంపీపీ తాళం శ్రీను, టిడిపి సీనియర్ నాయకులు కేత మీరయ్య కూటమి నాయకులు సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి టి.యు.సి అధ్యక్షునిగా గురుగుబెల్లి రాజశేఖర్



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** వైసిపి పార్టీ అధినేత ,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆమదాలవలస నియోజకవర్గం అనుబంధ విభాగం అధ్యక్షుల నియామకం చేపడుతూ పార్టీ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పొందూరు మండలం అచ్చిపోలవలస గ్రామానికి చెందిన గురుగుబెల్లి రాజశేఖర్ ను వైసిపి టి. యు.సి అధ్యక్షునిగా నియమించింది. దీంతో తనపై నమ్మకం తో పార్టీ ఈ పదవిని తనకు అప్పగించినందుకు గాను పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి ,నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్ కు ,జిల్లా కేడర్ నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈయన నియామకం పట్ల గ్రామస్తులు , పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## ఓపివాడ వెంకంపేట గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు



**బూర్జ (ప్రజా జ్యోతి)** మండలంలోని ఓపివాడ వెంకంపేట గ్రామంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సత్యనారాయణ ధ్వర్యంలో వేకవజామున కార్డెన్ సెర్చ్ నిర్వహించారు . ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలని ఎవరైనా నడిపిన, క్రయవిక్రయాల జరిపిన అటువంటి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎక్కడైనా అనుమతులు లేకుండా మద్యం విక్రయాలు జరిగితే ఎటువంటి అక్రమాలకు పాల్పడిన వారిని పట్టుకుని చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు, ఈ తనిఖీల్లో మొత్తం పది ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, ఒక ట్రాక్టర్ ను పట్టుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఎం.ప్రవళిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేసిన... ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 2** పోలవరం మండలం ప్రగడపల్లి పంచాయతీ లోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు బుధ వారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి విద్యార్థిని,విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థులు బాగా చదువుకోవాలని ఉచితంగా పుస్తకాలు, బ్యాగులు, బూట్లు పంపిణీ చేస్తోందని, ప్రతి విద్యార్థి ప్రతిరోజు పాఠశాలకు వచ్చి బాగా చదువుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలను సద్వినిమోగం చేసుకోవాలంటే పిల్లలను ప్రతిరోజు సక్రమంగా పాఠశాలకు పంపాలని విద్యార్థులు తల్లి తండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ పోసి రావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి

**మండల స్థాయి కమిటీలతో పార్టీ అభివృద్ధికి చర్యలు**
**మండల కార్యవర్గ అధ్యక్షులు నియామకం**
**మండల పార్టీ అధ్యక్షునిగా సి.హెచ్ రామ్మోహన్ నాల్గవసారి కొనసాగింపు కార్యవర్గం నియామకం పై రాష్ట్ర పార్టీ నిర్ణయం కీలకం ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్**





**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పార్టీలో నాయకులను , కార్యకర్తలను సమన్వయ పరచి పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి. యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. ఈ మేరకు బుధవారం నాడు పొందూరు మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల స్థాయి కమిటీల నియామకం ద్వారా పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ గ్రామ కమిటీలు ,బూత్ కమిటీలతో నేరుగా మాట్లాడి చర్చించారు. నాయకులు విభేదాలు పక్కన పెట్టి అందరిని కలుపుకుంటూ పోవాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడమే ధ్యేయంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు.పార్టీ మండల కార్యవర్గం ,వివిధ కమిటీ నియామకాలపై శ్రేణులు అభిప్రాయం సేకరించారు. పార్టీ శ్రేణులు అభిప్రాయం మేరకే కమిటీల నియామకం ఉంటుందన్నారు. నియమించిన కార్యవర్గాలను రాష్ట్ర పార్టీ నిర్ణయానికి పంపించడం జరుగుతుందన్నారు. సభ్యత్వ నమోదులో నియోజకవర్గం లోనే అద్భుతంగా పనిచేసిన ఎంపీటీసీ అనకాపల్లి వాణిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మండల పార్టీ కార్యవర్గం నియామకాలను చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షునిగా చిగిలపల్లి రామ్మోహన్ ను నాల్గవసారి నియమించారు. పార్టీ తెలుగు యువత మండల అధ్యక్షునిగా ఖండాపు శ్రీనివాస రావు , మండల తెలుగు మహిళా అధ్యక్షురాలిగా అనకాపల్లి విజయలక్ష్మీ , మండల టిడిపి రైతు విభాగం అధ్యక్షునిగా గొర్లె అనంత రామకృష్ణ , పార్టీ బీసీ సెల్ అధ్యక్షునిగా ముగడ తవిటినాయుడు , ఎస్సీ సెల్ అధ్యక్షునిగా కింజరాపు వెంకట రమణ ను నియమిస్తూ పార్టీ అనుమతి కోసం పంపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు వజ్జ బాబూరావు , మండల పార్టీ అధ్యక్షునిగా చిగిలపల్లి రామ్మోహన్ ,పి. ఏ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు కూన వెంకట సత్యనారాయణ, మాజీ ఏ.ఎం.సి చైర్మెన్ అన్నెపు రాము ,జిల్లా పార్టీ కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ , బలగ శంకర భాస్కర రావు,మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ , బాడాన గిరి , చింతాడ వాసుదేవ రావు ,వి మురళీ ,రాం ప్రసాద్ , కె శ్రీనివాస రావు , ఎం సీతారామ రాజు , ఎంపిటిసిలు బాడాన హారిక , అనకాపల్లి వాణి , హనుమంతు రావు , గురాల సుమంత్ , జి అనంత రామకృష్ణ , తదితర కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిమాండ్ల పరిష్కారం కోసం వేతన ఒప్పందం

**కనీస వేతనం ,కంపెనీ చట్టం విషయం పై జె.సి.ఎల్ వారితో ఒప్పందం**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ కనీస వేతం , కంపెనీ చట్టం విషయం పై టి.ఎన్.టి.యు.సి జిల్లా అద్యక్షులు గాదు నారాయణ రావు ,ఎన్. ఏ.సి.ఎల్.గౌరవ అధ్యక్షులు ,టి.ఎన్.టి.యు.సి కార్యదర్శి టి రామారావు ,ఎన్. ఏ.సి.ఎల్ యాజమాన్య ప్రతినిధులతో కలిసి విశాఖపట్నం జె.సి.ఎల్ వారి కార్యాలయంలో జె.సి.ఎల్ రామారావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను వివరించారు.మనతటం జె.సి.ఎల్ వారి వద్ద ఎన్. ఏ.సి.ఎల్ యాజమాన్య టి.ఎన్.టి.యు.సి ,కాంట్రాక్టర్ ప్రతినిధులు సమక్షంలో ఫ్యాక్టరీ యాజమాన్యం ,టి.ఎన్.టి.యు.సి కలిపి అవగాహన ఒప్పందం పై అగ్రిమెంట్ చేశారు. లేబర్ కు రావల్సిన అన్ని సదుపాయాలు కంపెనీ అల్పిస్తుందని ఎన్. ఏ.సి.ఎల్ యాజమాన్యం ,ప్రతినిధులు జేసీ.ఎల్ రామారావు పరస్పరం అంగీకారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఏ.సి.ఎల్ ప్రతినిధులు చిక్కాల రమణ , వంశీ టి.ఎన్.టి.యు.సి ఎం. ఏ.సి.ఎల్ కాంట్రాక్టు వర్కర్ల యూనియన్ , ప్రతినిధులు టి రాం మోహన్ ,ఎం మోహన్ ,శ్రీనివాస్ ,రాజ్ కుమార్ ,సుభాష్ ,రాము ,కాంట్రాక్ట్ ప్రతినిధి గోవిందా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పార్ధవ దేహానికి నివాళులర్పించిన.... ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 2** టీ నరసాపురం మండలం టీ నరసాపురం టౌన్ కి చెందిన సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ సందెపూడి సాయి మరణించినారు నేడు వారి స్వగ్రామనికి వెళ్లి నివాళులర్పించిన పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ని కోల్పోవడం చాలా బాధాకరం వారు పార్టీ చేసిన సేవలు మర్చిపోలేనివి అని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. వారి వెంట రాష్ట్ర కార్యదరి జగ్గంపేట నియోజకవర్గ పరిశీలకులు శీలం వెంకటేశ్వరావు, ముమ్మిడి చింతయ్య, ఆలూరి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ,సంక్షేమం రెండు కళ్లు





**ఏడాది కాలంలోనే మంచి ప్రభుత్వం అని రుజువైంది**
**జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు**

**రణస్థలం ,ప్రజా జ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి , సంక్షేమం రెండు కళ్లు లాంటివి అని జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు అన్నారు. రణస్థలం మండలం మహంతి పాలెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు , కార్యకర్తలతో కలసి ఇంటింటికీ వెళ్ళి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ,సంక్షేమాన్ని వివరిస్తూ ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన సుపరి పాలనతో ఇది మంచి ప్రభుత్వం అని రుజువు చేశారన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్ర ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రణస్థలం మండల పార్టీ అధ్యక్షులు లంక శ్యామల రావు ,మండల ప్రధాన కార్యదర్శి మండ పాక కనకా రావు ,సీనియర్ నాయకులు క్లాస్ వన్ కాంట్రాక్టర్ లంక ప్రభాకర్ రావు , పిసినీ జగన్నాథం నాయుడు ,ఎంపీటీసీ ముళ్లు కృష్ణ ,క్లస్టర్ ఇంచార్జి నడుపురు శ్రీనివాస్ రావు , పిట్ట అప్పల నాయుడు ,ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకట రమణ , టి.ఎన్.ఎస్.ఎస్ రాష్ట్ర కార్యదర్శి కెల్ల హేమంత్ కుమార్ , సో పేట రామారావు ,కోరాడ రమణ , గొర్లె సింహాద్రి , పిట్ట గంగులు ,జోగ సూర్య సత్యం , కోరాడ శివాజీ , బమ్మిడి మహా తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రైవేట్ పాఠశాలల బంద్ కు పిలుపునిచ్చిన పాఠశాలల యజమాన్యం



**తాళ్లపూడి, జులై2, ప్రజాజ్యోతి న్యూస్** ప్రవేట్ పాఠశాలల బంద్ నిర్ణయం.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రవేట్ స్కూల్ మేనేజ్మెంట్ యూనియన్ వారి నిర్ణయం మేరకు నేడు 3 జూలై న పాఠశాలల బంద్ పాటిస్తు న్నట్లు తాళ్లపూడి ప్రవేట్ స్కూల్ అసోసియేషన్ సభ్యులు తెలియచేశారు. పాఠశాల విద్యా శాఖలో కొందరి అధికారుల ఏక పక్ష నిర్ణయాల తో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రవేట్ పాఠశాల మేనేజ్మెంట్ వారుపడుతున్నఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే క్రమంలో ఈ బంద్ నిర్వహిస్తు న్నట్లు తెలుపుతూ ఎంఈ ఓ బాల మణి, నెహ్రూ జీ లకు బంద్ నోటీస్ ను అందచేశారు

## జనసేన కు తగిన ప్రాధాన్యత లేదు. ఎంపీటీసీ. హరిబాబు ఆవేదన

**కొవ్వూరు నియోజకవర్గం లో టిడిపి పాలన సాగుతోంది**



**తాళ్లపూడి, జూలై 2 , ప్రజాజ్యోతి న్యూస్** పేరుకే ఎన్డీయే కూటమి వ్యవహారం లోకి వస్తే జనసేన పార్టీ తరుపున నెగ్గిన ఎంపీటీసీ లకు తగిన గౌరవం కూడా లభించదు సరికదా, తమ పార్టీ కేడర్ ఏ విషయానికైనా సరే టీడీపీ ముందు మోకరిల్లాలని, అప్పుడు కూడా వాళ్లకు నచ్చితేనే అంగీకారంఉంటుంది అనితాళ్లపూడిమండలంపెద్దేవం రావూరుపాడు జనసేన ఎంపీటీసీ హరిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. తన కారులో మీటింగ్ కి వస్తే ఎంపీటీసీ గా చెప్పినా, కూటమిలో జనసేన అనిచెప్పినాపోలీసులుఅడ్డుకున్నారని ఆయన పేర్కొన్నారు. కొవ్వూరు నియోజకవర్గం లో కూటమిప్రభుత్వంపరిపాలించటం లేదని, టీడీపీ మాత్రమే పాలిస్తోందని, దీనికి అనేక ఉదాహరణలు ఉన్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం లో కంటే జనసేన గా వైకాపా నాయకులతో అభివృద్ధి కోసం పొట్లాడగలిగానని ఆయన పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధిగా కూడా తాను అవమానం పొందానని, ఈ విషయాన్ని, ఆ ఎస్పై మీద ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సి.ఎం. మీటింగ్ లోకి ఇప్పటికే గ్రామ ప్రథమ పౌరురాలు, అధికార పార్టీ కి చెందిన సర్పంచ్ కు ఇదే అవమానం జరగగా, కూటమి ప్రభుత్వం లో భాగమైన జనసేన ఎంపీటీసీ కి కూడా ఇదే పరిస్థితి ఎదురైంది అని ఆవేదన వ్యక్తం చేశారు


## రహదారిని పునఃనిర్మాణం చేపట్టాలని మట్టపర్రు గ్రామస్తులు ధర్నా.



**పోడూరు, జులై 2,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** గోతులతో, బురదమయంగా ఉన్న మట్టపర్రు రహదారిని బాగు చేయాలంటూ ఆ గ్రామ ప్రజలు బుధవారం ధర్నా నిర్వహించారు. గ్రామస్తులు ఉదయం పెద్ద సంఖ్యలో పాలకొల్లు మార్టేరు రహదారి జంక్షన్ కు చేరుకుని ధర్నా చేశారు. దాదాపు మూడు గంటలపాటుగా ధర్నా కొనసాగడంతో మట్టపర్రు గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. అద్వానంగా ఉన్న రోడ్డుతో ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారనీ, రోడ్డుపై వెళ్లలేక నరకయాతన పడుతున్నామనీ ఆవేదన వ్యక్తం చేశారు.రగదారిని వెంటనే అభివృద్ధి చేయాలని ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## సుపరిపాలనకు తొలి అడుగు. ఇంటింటా ప్రచారం చేపట్టిన

**ఎమ్మెల్యే పితాని తనయుడు వెంకట సురేష్.**



**పోడూరు / ఆచంట, జులై 2,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఆచంట నియోజకవర్గంలో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు వెంకట సురేష్ వల్లూరులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజలకు కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనపై చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరించారు పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను చూసిన ప్రజలు తమ ప్రభుత్వం మంచి ప్రభుత్వం గానీ చెబుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదరిక నిర్మూలనకు మార్గదర్శకాలు రూపొందిస్తూ పి ఫోర్ను ప్రజల కోసం సిద్ధం చేస్తున్నారని అన్నారు ప్రజలకు ఇచ్చిన ఎన్నికల్లో హామీలో భాగంగా సూపర్ సిక్స్ హామీలన్నిటిని అమలు చేస్తున్నామని చెప్పారు. వైసిపి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసినప్పటికీ ముఖ్య మంత్రి చంద్రబాబు దూరదృష్టితో రాష్ట్ర అభివృద్ధిని చేసేందుకు పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయని అన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్ సర్వీసులు నడిపేందుకు దిశా నిర్దేశం చేస్తున్నారని అన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ ఈ నెలలో వారి ఖాతాలో డబ్బు జమ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి వైస్ ఎంపీపీ తాళం శ్రీను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేతా మీరయ్య, టిడిపి గ్రామ అధ్యక్షులు దేవళ్ళ రమేష్,మాధవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం దగ్గర భిక్షాటన చేస్తూ నిరసన

**గుంతకల్లు జూలై 3 (ప్రజా జ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల వసతి దీవెన బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలని,పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ఏఐఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం గుంతకల్లు పట్టణంలో ఆర్డీవో కార్యాలయం వద్ద కాళీ ప్లేట్లతో భిక్షాటన చేస్తూ నిరసన కార్యక్ర మం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి,జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ నాయక్,నరసింహ యాదవ్,మంజునాథ్,పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లా యి స్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 6400 కోట్ల రూపాయలు ఫీజు రియంబ ర్స్మెంట్ బకాయిలు,కూటమి ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు యువగలం పాదయా త్రలో మన ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన నెల రోజుల లోపే విద్యార్థుల కష్టాలు తీరుస్తాము విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబ ర్స్మెంట్ వసతి దీవెన బకాయి లు విడుదల చేస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారని,అధికా రంలోకి వచ్చిన కూటమి ప్రభు త్వం సంవత్సరం పరిపాలన బాగా జరిగిందని సంబరాలు చేసుకుంటున్నారు, తప్ప విద్యార్థుల ఇబ్బందులు పట్టించుకోలేదని మండిపడ్డా రు.అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం మొదటిలో విద్యార్థులకు కావాల్సింది 6400 కోట్ల రూపాయలు అయితే 600 కోట్లు మాత్రమే విడుదల చేసి చేతులు దులు పుకున్నారని పేర్కొన్నారు. బడ్జెట్ సమావేశాలలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలకు 2600 కోట్లు కేటాయిస్తున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి ప్రకటించి రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ ప్రభుత్వం నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కానీ నేటికీ 2600 కోట్ల రూపా యల డబ్బులు విద్యార్థుల ఖాతాలలో జమ కాలేదని పేర్కొన్నారు.కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితమైన తప్ప విద్యార్థుల ఖాతాలలో డబ్బులు జమ కాలేదని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులు తమ కోర్స్ పూర్తిచేసుకుని ఫీజియంబ ర్స్మెంట్ అందక సర్టిఫికెట్లు కళాశాలలోని ఉండిపోవడం వలన విద్యార్థులకు ఉద్యోగా లు వచ్చినా కూడా వారు ఉద్యోగాలకు వెళ్లలేక వదులు కోవాల్సిన పరిస్థితి ఈ రాష్ట్రంలో వచ్చిందని తెలిపా రు.కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందక ఉన్నత చదువులకు వెళ్లలేక కూలీనాలీ పనులు చేసుకోవాల్సిన పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందన్నారు. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు జీవో నెంబర్ 77 వల్ల ఉన్నత చదువులు చదవాలనుకుంటు న్న విద్యార్థుల ఆశలు ఆవిరవు తున్నాయని పేర్కొన్నారు. గతంలో పీజీ చదివే ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్మెం ట్ పథకం వర్తింపజేసేది కానీ జీవో నెంబర్ 77 తీసుకువచ్చి కేవలం ప్రభుత్వ విద్యాసంస్థలో చదివే వారికి మాత్రమే ఫీజు రియంబర్స్మెంట్ వర్తింపజేయ డం



జరుగుతోంది,దానివల్ల చాలామంది ఉన్నత చదువుల కు దూరం అవుతున్నారని పేర్కొన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యా ప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ 4600 కోట్లు విడుదల చేయాలని పిజి విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాల ని డిమాండ్ చేశారు.లేని పక్షం లో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించా రు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ నరసింహ యాదవ్,మంజునా థ్,వెంకట్ నాయక్,నియోజక వర్గం కోశాధికారి అఖిల్,పట్టణ కార్యదర్శి శివమణి,నాయకు లు ఫరహాన్,ముక్తిర్,సంతోష్ నాయక్, కుమార్,ప్రసాద్,కార్తీక్,భాస్కర్,అన్వర్,తేజ,సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైన ఏకత్వా విద్యార్థులు

**వీరులపాడు, జూన్ 02 (ప్రజాజ్యోతి)** వీరులపాడు మండల పరిధిలోని పొన్నవరం గ్రామంలో గత సంవత్సర కాలం నుండి ఏకత్వా పాఠశాల కేంద్రంగా కోచ్ విజయ్ కుమార్ గోగులమూడి శిక్షణలో శిక్షణ పొందిన విద్యార్థులు జిల్లా స్థాయి ఫెన్సింగ్ పోటీల్లోనే కాకుండా రాష్ట్ర స్థాయిలోని వివిధ విభాగాలలో జరిగిన పోటీల్లో కూడా పాల్గొని సత్తా చాటి జాతీయ ఫెన్సింగ్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ఉప ప్రధాన ఉపాధ్యాయులు ఐశ్వర్య సాంబశివన్ బుధవారం తెలిపారు. వీరు ఇటీవల విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ హాల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలిచి నాసిక్ పట్టణం, మహారాష్ట్రలో జరగబోయే తొమ్మిదవ జాతీయ ఫెంసింగ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ డైరెక్టర్ డాక్టర్ అమరనేని మనోజ్ పాల్గొని జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ ఫెన్సింగ్ క్రీడ అనేది ఒక పోరాట క్రీడ అని ఇటువంటి క్రీడలో తమ పాఠశాల విద్యార్థులు రాణించి




విజేతలుగా నిలవడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు. బాలికల ఆత్మరక్షణకు అండగా నిలిచే ప్రత్యేక క్రీడ ఇది. కరాటే, తైక్వాండో వంటి క్రీడల ద్వారా ఆడపిల్లలకు రక్షణ ఉంటుందని తల్లిదండ్రులు భావిస్తున్నారు. ఇలాంటి కోవకు చెందిన ఆటే ఫెన్సింగ్ అని అన్నారు. ఈ సందర్భంగా ఎంతోమంది విద్యార్థులకు ఉత్తమ శిక్షణ ఇచ్చి జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న పాఠశాల వ్యాయామ విద్య విభాగాధిపతి విజయ్ కుమార్ గోగులమూడిని ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.

**కంచికచర్ల, జులై 02 – (ప్రజాజ్యోతి)** అనేక సంక్షేమ పథకాల తో పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కరేనని నందిగామ నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల బోసు పేర్కొన్నారు. నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన"సుపరిపాలనకు తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా కంచిక చర్ల పట్టణ పరిధిలో గల వసంత కాలనీ నందు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటిబాబు ఆధ్వర్యంలో స్థానిక టిడిపి పార్టీ శ్రేణులతో కలిసి బుధవారంఇంటి ఇంటికి వెళ్లి ఏడాది పాలలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నందిగామ నియోజకవర్గ పరిశీలకులు బొచ్చుల బోసు ప్రజలతో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం నేటికైనదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధితో పాటుప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పయనింప చేస్తున్నారన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా పాలన పట్టించుకోకుండా ప్రభుత్వ ఖజానానుదోచుకోవటం దాచుకోవటమే చేశారని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల వైసిపి విధ్వంస పాలన నుండి కూటమి ప్రభుత్వం వచ్చాక వికాసం వైపు ఆంధ్ర రాష్ట్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నడిపిస్తున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలతోపాటు, అత్యధిక కుటుంబాల కు మేలు చేకూర్చిన తల్లి వందనం కింద గతంలో కె, రూ.15 వేలు చెల్లిస్తే కూతురు ప్రభుత్వం విద్యకు డోకా లేకుండా ఇంట్లో ఇప్పుడు ఇద్దరికి మించి పిల్లలున్న వాళ్ళందరికీ తల్లికి వందనం వారి ఖాతాలో జమవుతుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో చెత్త పను రద్దు చేయడం పేదల కోసం అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం నెలవారీ పింఛన్లు 4000 పెంచడం ఉపాధ్యాయులను ఇబ్బంది కరంగా మారిన జీవో 117 రద్దు చేయడం, ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థిని విద్యార్థులకు సన్నబియ్యంతో మధ్యాహ్నం భోజన పథకం ఏర్పాటు చేయటం మెగా డీఎస్సీ ఒంటరి మహిళ పింఛన్లు డ్వాక్రా సంఘ మహిళలకు రుణాలు అందించడం ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించటం, అన్నదాత సుఖీభవ కింద రైతులకు అండగా నిలవడం, ఆగస్టు నుంచి రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడం ఇంకా ప్రజ సంక్షేమం కోసం ఇలాంటి సంక్షేమ పథకాలను అమలు చేయడం ఒక్క కూటమి ప్రభుత్వానికి చెల్లుతుంది అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజల సంక్షేమం కోసం ముఖ్యంగా రైతులు మహిళలు యువత మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని నందిగామ నియోజకవర్గ పరిశీలకులు బచ్చులబోసు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతోపాటు పాలనలో పారదర్శకతను నిర్ధారించడమే కూటమి ప్రభుత్వ ఏకైకలక్ష్యం అని నందిగామ నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల బోసు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటిబాబు మాజీ ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, గుత్తారత్నం గుర్రం రామకృష్ణటౌన్ పార్టీ





అధ్యక్షులు వేమా వెంకట్రావు క్లస్టర్ అధికారి తాడపనేని లక్ష్మణరావు నన్నపనేని నరసింహారావు నన్నపనేని బాబుటిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు పంచాయతీ వార్డు మెంబర్ గుత్త ఓంకార్ గూడవల్లి గణేష్ దాసరి పుణ్యవతి రాజా షేక్ నాగుల మీరా నిర్మాన్ మేడి అక్కారావు రంగిశెట్టి నరసింహారావు మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు నల్ల నాగుల అరుణ మండల ఎస్టి సెల్అధ్యక్షులు బాణావత్ సైదులు సుధాకర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు రొంపిచర్ల శ్యాము బుడ్డి సూర్య ప్రకాష్ పరిటాల రాము కొండూరు శరత్ కల తోటి అజయ్ వాసు బర్రె పుల్లగూర బాబు షేక్ జానీ, గుత్తా రమేష్, కేబుల్ ప్రసాద్,పఠాన్ బాజి ఖాన్ నంబూరు దుర్గారావు వేజెండ్లకృష్ణ కోనేటి మాధవ, వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సర్కార్ బడుల బలోపేతానికి దాతలు సాయం అవసరం

**ఏసు పెనుమదంలో విద్యార్థులకు కంచాలు,ఫ్యాన్లు అందజేత**

**రిటైర్డ్ హెడ్మాస్టర్ సత్యనారాయణ దంపతులు, ఆకెళ్ళ వృమ్రావదానులు జ్ఞాపకార్థం సత్య శ్రీనివాస్, శ్రీవల్లి అందజేత**

**ప్రజా జ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టు), న్యూస్, జూలై -2:** సర్కార్ బడుల బలోపేతానికి దాతల సాయం అవసరమని పోడూరు మండలం పెనుమదం శివారు బండారు వారి చెరువు గట్టు ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బోసుపాముల యేసు అన్నారు. బుధవారం విద్యార్థులకు రిటైర్డ్ హెడ్మాస్టర్ పోడూరు సత్యనారాయణ భార్య నాగమణి దంపతుల జ్ఞాపకార్థం ఆకెళ్ళ వృమ్రావధానులు జ్ఞాపకార్థం మనవళ్ళు వృమ్రా సత్య శ్రీనివాస్, పోడూరు శ్రీవల్లి, పాఠశాల ఉపాధ్యాయులు ఫ్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభ్యాసానికి సాయం అందించడం ఆత్మసంతృప్తిని కలగజేసింది అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులంతా అభ్యసించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తల్లిదండ్రులు దాతలను అభినందించారు. కార్యక్రమంలో విద్యా కమిటీ వైస్ చైర్మన్ ఈతకోట లక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు బిఎస్. శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు పి శ్రీవల్లి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## వసుధ పౌండేషన్ఆధ్వర్యంలో రూ. 15000ఆర్థిక సాయం అందజేత.



**పోడూరు, జులై 2,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వృద్ధ దంపతులకు వసుధ ఫౌండేషన్ ఆర్థిక సాయం అందజేసింది. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పోడూరు గ్రామానికి చెందిన చేబ్రోలు సత్యనారాయణ, శాంత కుమారి దంపతులు ఇరువురూ కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. సత్యనారాయణ వడ్రంగి పని చేస్తుండేవారు. కిడ్నీ వ్యాధితో దంపతులిద్దరూ డయాలసిస్ చేయించుకుంటున్నారు. అనారోగ్యం కారణంగా సత్యనారాయణ వడ్రంగి పని కూడా మానివేశాడు . వీరి పరిస్థితి తెలిసి వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు మానవతా హృదయంతో స్పందించారు. వసుధ ఫౌండేషన్ తరపున దంపతులు ఇరువురికి రూ.15వేలు ఆర్థిక సాయం చేశారు. సంబంధిత చెక్కును బుధవారం ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా బుద్ధరాజు మాట్లాడుతూ అనారోగ్యం తో బాధపడుతున్న నిరుపేదలకు , వృద్ధులకు అనేకమందికి వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్రామరాజు అండగా నిలుస్తూ ఆర్థిక సాయం చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో పేద రోగులకు, వృద్ధులకు అందిస్తున్న సేవలను కొనసాగించేలా భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అందరూ కోరుకోవాలన్నారు. ఆర్థిక సాయం అందుకున్న సత్యనారాయణ, శాంతకుమారి దంపతులు వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్రామరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## కార్యాలయాల్లో మోగని ఫోన్ లు సిగ్నల్ లేక అధికారులు

**సిబ్బంది ఇక్కట్లు**







**తాళ్లపూడి,జులై2, ప్రజా జ్యోతిన్యూస్** తాళ్లపూడి మండలంలో ప్రజలకు ఏ అవసరం వచ్చినా ఆ ప్రాంతానికి వెళ్లవలసిందే మండలకార్యాలయం తహసిల్దార్ కార్యాలయం ,వ్యవసాయ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోలీస్ స్టేషన్, గృహ నిర్మాణ శాఖ ఇలా కార్యాలయాలు అన్ని ఒకచోట అందుబాటులో ఉండడం అందరికీ బాగానే ఉంది కానీ, ఆయా కార్యాలయాల్లో విధులు నిర్వహించే ఉద్యోగస్తులు సెల్ఫోన్ సిగ్నల్ లేకతీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నారు, అనడానికి ఏమాత్రం సందేహం లేదు. కార్యాలయంలో ఉండగా ఫోన్ వస్తే సమీప ఏటిగట్టు ఎక్కడమో లేకుంటే ఏదైనా ఎత్తైన ప్రదేశం ఎక్కలేక ఇబ్బందులు పడుతున్న సంఘటనలు తరచూ కనబడుతున్నాయి. నెట్వర్క్ సరిగా అందకపోవడం వల్ల సర్వర్ బిజీలు సర్వసాధారణం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ సమీపంలో సెల్ టవర్ ఏర్పాటు చేస్తేప్రజలకుమెరుగైన సేవలు అందించడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

## అజ్జరం ఇత్తడి కళాకారుల జ్ఞాపికను సీఎం చంద్రబాబుకు బహుకరణ


**జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**



**తాళ్లపూడి ,జూలై 2, ప్రజాజ్యోతి న్యూస్** తూర్పు గోదావరి జిల్లా అజ్జరం గ్రామంలో ఇత్తడి వస్తువుల తయారీ పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్న 300 కుటుంబాల పరిస్థితిని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి వివరించారు. మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తూర్పు గోదావరి జిల్లా,కొవ్వూరునియోజకవర్గంలోని తాళ్లపూడి మండలం మలకపల్లిగ్రామాన్నిసందర్శించిన సందర్భంగా జిల్లా యంత్రాంగం తరపున అజ్జరం గ్రామంలోని కళాకారులు తయారు చేసిన ఇత్తడి డిన్నర్ సెట్ను జ్ఞాపికగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి,ఇతరఅధికారులతో కలిసి బహుకరించారు.ఈ సందర్భంగా ఇత్తడి వస్తువుల తయారీపరిశ్రమకుఅంతర్జాతీయ మార్కెట్ లో అవకాశాలు, ఆయా కుటుంబాలకు అవసరమైన మద్దతు, శిక్షణ, మరియు ప్రోత్సాహకాలు గురించి కలెక్టర్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.అజ్జరం చేతివృత్తుల వారసత్వానికి ప్రతిరూపం అని అజ్జరం గ్రామం రెండు శతాబ్దాల నాటికి చెందిన చేతివృత్తుల సంప్రదాయాన్ని కలిగి ఉందనీ వివరించారు. ఇక్కడి కళాకారులు ఇత్తడి మరియు కాంస్యంతో మతపరమైన ఆచారాల్లో ఉపయోగించే పవిత్ర పాత్రలను శ్రద్ధతో తయారు చేస్తున్నారనీ, వారి కళాత్మకత, సంక్లిష్టమైన పనితనానికి దేశవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేతివృత్తుల వారసత్వాన్ని గుర్తించి, వారిని ప్రోత్సహించినందుకుముఖ్యమంత్రికి అజ్జరం కళాకారులు తరపున కలెక్టర్ కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు, జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, ఆర్డీవో రాణి సుస్మిత తదితరులు పాల్గొన్నారు

# విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత :

**మాజీ ఉప సర్పంచి శ్రీనివాస్**
**జిన్నూరులో విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేసిన సర్పంచి జమ్మూ మహాలక్ష్మి**
**తల్లికి వందనం సొమ్ములు జమైనందుకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు**



**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 2, న్యూస్:** విద్యాభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని జిన్నూరు మాజీ ఉపసర్పంచి యలకల శ్రీనివాస్ అన్నారు. బుధవారం పోడూరు మండలం జిన్నూరు పెద్దపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, బ్యాగులు తదితర విద్యా సామాగ్రిని, సర్పంచి జమ్మూ, బేబీ మహాలక్ష్మి మృత్యుంజయరావుతో కలిసి ఆయన అందజేశారు. సర్పంచి జమ్మ బేబీ మహాలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం సర్కార్ బడులను ఉన్నతంగా తీర్చిదిద్ది అన్నారు. విద్యాభివృద్ధితోనే ప్రగతి సాధ్యమన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసిస్తే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని పేర్కొన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యావంతులైన పౌరులు చేతుల్లోనే ఉందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందు చూపుతో విద్యాభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. బడులు తీర్చిదిద్దడంతోపాటు, విద్యార్థులకు సంక్షేమ పథకాలు అందించి ఉన్నత విద్యను ప్రోత్సహించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన తల్లిదండ్రులు కూటమి ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం పథకం ఎంతో సాయంగా నిలిచింది అన్నారు. గత ప్రభుత్వం ఒక్క విద్యార్థికి మాత్రమే పథకాన్ని వర్తింప చేస్తే కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీని నెరవేర్చే క్రమంలో కుటుంబంలో విద్యార్థులందరికీ పథకాన్ని వర్తింప చేయడం, అండగా నిలవడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం చేస్తున్న సాయానికి ప్రత్యేక కృతయుతలు తెలిపారు. కార్యక్రమంలో పెదపేట ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయులు విజయకుమార్,హేమలత,పోడూరు మండల సెల్ అధ్యక్షులు చొప్పల శ్రీనివాస్,బూత్ కన్వీనర్ యలకల శ్రీనివాస్, విద్యా కమిటీ చైర్మన్ గుర్రపు విశ్వమూర్తి, వడ్డపాటి లక్ష్మి విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసిన రామాంజనేయులు యాదవ్



**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలి లోనే మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు, వైఎస్ఆర్సిపి రైతు విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి ను, వైసిపి జిల్లా కార్యదర్శి తుగ్గలి మోహన్ రెడ్డి ను, వైసిపి ఐటి అధ్యక్షులు తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి ల ను బుధవారం మాజీ ఎంపీపీ సలహాదారుడు, వైసిపి రైతు విభాగపు జిల్లా ఉపాధ్యక్షులు అమీనాబాద్ గ్రామానికి చెందిన ఎంబాయ్ రామాంజనేయులు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల రామాంజనేయులు యాదవ్ కు వైసిపి రైతు జిల్లా విభాగపు జిల్లా ఉపాధ్యక్షుడు పదవి రావడం జరిగింది. ఈ సందర్భంగా రామాంజనేయులు యాదవ్ మాట్లాడుతూ తనకు పదవి రావడానికి సహకరించిన వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ ,తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి ,తుగ్గలి మోహన్ రెడ్డి, తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి పార్టీ మండల కన్వీనర్ అట్లా గోపాల్ రెడ్డి ,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు నగేష్ యాదవ్, సీనియర్ నాయకులు ఎర్రగుడి రామచంద్రారెడ్డి, పగిడిరాయి జగనాథ్ రెడ్డి, రాతన మోహన్ రెడ్డి, గిరి గేట్ల పని భూషణ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి మండల వైసిపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభివృద్ధిని పట్టించుకోవడంలేదని, అందువల్ల రైతుల పక్షాన నిలబడి రైతుల అభివృద్ధి కోసం వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేసినందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు.





**కొత్తూరు జూలై 02 ప్రజా జ్యోతి న్యూస్..** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ నవనిర్మాణ ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పిలుపు మేరకు కొత్తూరు మండల కేంద్రంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం ( డోర్ టు డోర్ క్యాంపైనింగ్) కార్యక్రమంలో స్థానిక టీడీపీ సీనియర్ నాయకులు లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు పాల్గొన్నారు ఈకూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలు తీరుపై గ్రామాలలో ఇంటింటికి తెలుగుదేశం( డోర్ టు డోర్ క్యాంపైనింగ్ నిర్వహించి కూటమి ప్రభుత్వం పనితీరుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు సిక్కోలు గర్జన కొత్తూరుబీ మాట్లాడుతూ గత ప్రభుత్వం తో పోలుస్తూ అభివృద్ధి తో పాటు సంక్షేమం అందించడం లో భాగంగా నాలుగు వేల రూపాయలు పెన్షన్ ఒకేసారి పెంచడం జరిగిందని, అలాగే తల్లికి వందనం ఎంతమంది ఉంటే అంతమందికి ఇవ్వడం జరిగిందని, ఈ నెలలో అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా రైతులకు సాయం చేయడం జరుగుతుందని, ఆడపిల్లలకు ఆడపిల్ల నిధి ఇవ్వడం జరుగుతుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు తులసీ వర ప్రసాద్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు లోతుగెడ్డ లక్ష్మి నారాయణ నాయుడు, లోతుగెడ్డ క్రిష్ణ, చోడవరపు రాము, శమ్మాన ఉదయ్ కుమార్ లోతుగెడ్డ సింహాచలం టొంపల వెంకట్రావు మొదలగు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొడ్డేపల్లి రాజగోపాల్ రావు వంశధార ప్రాజెక్టు ఎడమ కాలువలు ద్వారా సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్..





**పాతపట్నం జూలై 02 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండలం గొట్ట గ్రామం వద్దనున్న బొడ్డేపల్లి రాజగోపాల్ రావు వంశధార ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా 1,48,200 ఎకరాలకు సాగునీరు విడుదల చేసిన నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవింద గారు. తదన అనంతరం ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ కి వంశధార ప్రాజెక్టు నిర్వహణ పూర్తిగాలేదని ఈ ప్రాజెక్టును టూరిజం ప్రదేశంగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, జిల్లా కలెక్టర్ స్వప్నికల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డిఓ కృష్ణమూర్తి, జిల్లా అధికారులు,నియోజకవర్గ అధికారులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# ప్రజలకు మెరుగైన సేవలు అందించండి

**ఎంపీపీ తూలుగు మేనక..**




**హిరమండలం జూలై ,02 ప్రజా జ్యోతి న్యూస్** హిరమండలం. మండలంలోని అన్ని శాఖల అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎంపీపీ తూలుగు మేనక అన్నారు. బుధవారం ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీవో కాళీ ప్రసాదరావు మండల సర్వసభ్య సమావేశాన్ని సభ్యులకు చదివి వినిపించారు. అనంతరం శాఖల వారీగా మండల స్థాయి అధికారులు వారి వారి శాఖల అమలవుతున్న కార్యక్రమాలు సభ ముందు సభ్యులకు తెలియజేశారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ లు వంగపల్లి సావిత్రి, సవర వైకుంఠరావు, మండల శాఖ అధికారులు ఉన్నారు.

## కొత్తగా వచ్చిన ఎంపీడీవో జ్యోతి మేడం ను కలిసిన మాజీ ఎంపీపీ రామచంద్ర



**ప్రజా జ్యోతి దేవనకొండ** కొత్తగా వచ్చినటువంటి ఎంపీడీవో మేడం గారిని మర్యాదపూర్వకంగా కలిసినటువంటి మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు మాజీ సింగిల్ విండోచైర్మన్ అల్లారుదిన్నె మల్లయ్య పి కోటకొండ రంగడు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు అలాగే ఎంపీడీవో మేడం జ్యోతి గారు మాట్లాడుతూ మీ సమస్యలు ఏవైనా ఉంటే నా దృష్టికి తెలియజేయవలసిందిగా కోరినది

## సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు..



**పాతపట్నం జూలై 02 ప్రజా జ్యోతి న్యూస్..** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ నవనిర్మాణ ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం పాతపట్నం ననియోజక వర్గంలో హిరమండలం ధనుపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు . తదనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో సంక్షేమ పథకాల అమలు తీరుపై గ్రామాలలో ఇంటింటికి తెలుగుదేశం నిర్వహించి కూటమి ప్రభుత్వం పనితీరుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గం పరిశీలకులు బుద్ధ త్రినాధరావు నాయకులు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన పి.వి.ఎన్ మాధవ్ కి అభినందనలు తెలిపిన సిరిపురం తేజేశ్వరరావు..



**పాతపట్నం జూలై 02 ప్రజా జ్యోతి న్యూస్** ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా పి.వి.ఎన్ మాధవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అధిష్టానం ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ మాధవ్ ఏపీ బీజేపీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల ఇంచార్జ్ పిసి మోహన్ ప్రకటించారు. దీంతో మంగళవారం విజయవాడ పార్టీ కార్యాలయంలో ఆయన అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు శ్రీకాకుళం జిల్లా బిజెపి అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు గారు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి దుస్సాలతో సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా మాధవ్ ఎన్నికవ్వడం చాలా సంతోషంగా ఉందని,ఈ రాష్ట్రంలో బిజెపి బలపడడానికి తనతో పాటు ఈ జిల్లా నాయకత్వం తో అన్ని విధాలా ముందుకు నడుస్తానని ఆయన తెలిపారు.

## శానిటేషన్ సెక్రటరీలతో సమీక్షా సమావేశం నిర్వహించిన మునిసిపల్ కమీషనర్




**బద్వేల్ జూలై 2 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణంలో బుధవారం నాడు శానిటేషన్ సెక్రటరీలతో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి సమీక్ష సమావేషం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో దోమలు వృద్ధి చెందకుండా దోమలార్వాల దశలోనే నియంత్రించుటకు నీటి కుంటలలో శనివారము లోపే లక్ష గంబూసియా ఫిష్ లు వదలాలని మరియు కాలువలలో ఆయిల్ బాల్స్ వేయాలని, కెమికల్స్ రెగ్యులర్ గా స్ప్రే చేయించాలని వారికి సూచించారు. డ్రైనేజీ కాలవల మీద ఆక్రమనలను టౌన్ ప్లానింగ్ సిబ్బంది సహకారముముతో తొలగించి వర్షం వచ్చినప్పుడు నీరు గృహములలోనికి వెళ్లకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేసారు. డ్రైనేజీ కాలువలలో పూడికలు ఎప్పటికప్పుడు తీయాలన్నారు. మీ సచివాలయం పరిదిలో వుండే దుకాణాలు, చికెన్, మటన్ షాపులు హెూటల్ లలో తనిఖీ చేస్తూ ప్లాస్టిక్ వాడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. శానిటేషన్ సెక్రటరీలు నిత్యం వార్డులలో తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# కడప, ప్రొద్దుటూరు ఎంఈఓ లపై చర్యలలో జాప్యమేల !

**స్పందించకపోతే 9న డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా**
**యుటిఎఫ్ కడప జిల్లా శాఖ హెచ్చరిక**

**బద్వేల్ జూలై 2 (ప్రజాజ్యోతిన్యూస్)** ఇటీవల విద్యాశాఖ చేపట్టిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ బదిలీల మ్యాన్యువల్ కౌన్సిలింగ్ నందు ప్రిఫరెన్షియల్ కేటగిరిలో కేటాయించవలసిన స్థానాల కంటే అధికంగా కేటాయించి, బదిలీల చట్టం-2025ను ఉల్లంఘించి ఇష్టారాజ్యంగా వ్యవహరించిన కడప, ప్రొద్దుటూరు మండల విద్యాశాఖాధికారులు డి.గంగిరెడ్డి, సావిత్రమ్మలపై చర్యలు తీసుకోవడంలో జాప్యం ఎందుకని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబులు ప్రశ్నించారు. వారిపై తక్షణమే చర్యలు తీసుకోకపోతే జులై 9వ తేదీ కడప డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు వారు తెలిపారు. బుధవారం ఉదయం కడపలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈవో షేక్ శంషుద్దీన్ కు యుటిఎఫ్ కడప జిల్లా శాఖ పక్షాన ధర్నా నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ బదిలీల్లో కడప, ప్రొద్దుటూరు ఎంఈఓలు వ్యవహరించిన తీరు వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బదిలీల చట్టం-2025 ప్రకారం ప్రిఫరెన్షియల్ కేటగిరికి ఒక పాఠశాలలో 40 శాతానికి మించి పోస్టులు కేటాయించకూడదనే స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ కడప మరియు ప్రొద్దుటూరు మండల విద్యాశాఖాధికారులు చట్టాన్ని బేఖాతారు చేస్తూ ప్రిఫరెన్షియల్ కేటగిరికి ఇస్టారాజ్యంగా పోస్టులు కేటాయించారన్నారు. బదిలీల కౌన్సిలింగ్ నందు కడప, ప్రొద్దుటూరు మండలాల పరిధిలో నిబంధనల కంటే ఎక్కువ పోస్టులను ప్రిఫరెన్షియల్ కేటగిరీలో చూపించి జనరల్ కేటగిరిలో ఉన్నవారికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. మండల విద్యాశాఖాధికారుల నిర్లక్ష్యం వల్ల దాదాపు పదిమంది జనరల్ కేటగిరి ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎంఈఓ ల నిర్లక్ష్య వైఖరి వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులతో పాటు ఒత్తిడికి గురయ్యారని వారు పేర్కొన్నారు. అధికారులు జరిగిన తప్పును గుర్తించి, కౌన్సిలింగ్ ను రద్దుచేసి తిరిగి కౌన్సిలింగ్ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, తప్పును సరి చేయకుండా అర్థ రాత్రి తర్వాత బదిలీల ప్రక్రియను కొనసాగించారన్నారు. ఈ విషయంపై ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన చేపట్టగా ఉపాధ్యాయులకు జరిగిన నష్టాన్ని సవరించడంతోపాటు, నిర్లక్ష్యానికి, అక్రమాలకు బాధ్యులైన కడప, ప్రొద్దుటూరు ఎంఈఓ లపై తక్షణమే చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖధికారి హామీ ఇచ్చారన్నారు. ఎంఈఓ ల వైఖరిపై జిల్లా కలెక్టర్, విద్యాశాఖ కమిషనర్ లకు సైతం యుటిఎఫ్ పక్షాన ఫిర్యాదు చేశామన్నారు. బదిలీల కౌన్సిలింగ్ పూర్తయి 20 రోజులు దాటినా ఇంతవరకు ఎంఈఓ లపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తగదన్నారు. తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో కూడా ఇలాంటి సంఘటనలు పునరావృత్తమయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విధుల పట్ల



నిర్లక్ష్యంగా వ్యవహరించి, బదిలీల చట్టాన్ని ఉల్లంఘించిన కడప, ప్రొద్దుటూరు మండల విద్యాశాఖాధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే 10వ తరగతి పరీక్షల, మూల్యాంకన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పారితోషికాన్ని చెల్లించకుండా కాలయాపన చేయడం తగదన్నారు. పరీక్షలు, మూల్యాంకనం పూర్తయి మూడు మాసాలు కావస్తున్నా చెల్లింపులు చేపట్టకపోవడం తగదన్నారు. తక్షణమే పరీక్షల, మూల్యాంకన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు పారితోషికం చెల్లింపులకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ రెండు డిమాండ్లపై జూలై 9వ తేది డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు వారు తెలిపారు.

# మాది ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే సంక్షేమ ప్రభుత్వం...

**ఓర్వలేకే.. వైకాపా.., కూటమి ప్రభుత్వం పై పసలేని ఆరోపణలు చేస్తోంది అసత్య ప్రచారాలు చేసే వైసిపి నేతల విమర్శలను సమర్థంగా తిప్పి కొట్టండి మంచి చేసే ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించండి ప్రజల కష్టాలను తెలుసుకునేందుకే... ఇంటింటికి టిడిపి... సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి**

**జూలై 2, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** మాది ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే సంక్షేమ ప్రభుత్వమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న ప్రగతిని చూసి ఓర్వలేకనే.. వైకాపా.. చిత్తశుద్ధితో పని చేస్తున్న కూటమి ప్రభుత్వం పై పసలేని ఆరోపణలు చేస్తోందని.., పనికట్టుకుని అసత్య ప్రచారాలు చేసే వైసిపి నేతల విమర్శలను సమర్థంగా తిప్పి కొట్టాలని వారు టీడీపీ శ్రేణులుకు పిలుపునిచ్చారు. సుపరిపాలనలో తొలి అడుగు..., ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని బుధవారం పలమనేరు నియోజకవర్గం, వి.కోట మండలం, పడిగాల కుప్పం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వి.కోట మండలాధ్యక్షుడు రంగనాథన్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సమావేశానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.., పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి..ముఖ్య అతిథులుగా హాజరు కాగా..., టిడిపి చిత్తూరు పార్లమెంటు



అధ్యక్షులు సి.ఆర్.రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏ.యస్.మనోహర్.., చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత.., అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా వారంతా... పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా ప్రతినిధిగా ఆయన ప్రజలకు అందిస్తున్న సేవలను వారు ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ... 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు పరచిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేసి, వారి జీవితాల్లో వెలుగులు నింపిందని చెప్పారు. ఈ నేపథ్యంలో



చిత్తూరు పార్లమెంటును పారిశ్రామిక హబ్గా తీర్చిదిద్దడమే తమ ముందున్న ప్రథమ కర్తవ్యమన్నారు. ఐతే...తమ మనుగడ కోసం వైసిపి..ప్రజాభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మా మంచి ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తే ప్రజలు సహించరని.., భవిష్యత్తులో వైకాపాకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. ఇప్పటి వరకు తాము చేసిన మంచి పనులను ప్రజానికానికి వివరించేందుకే.. సుపరిపాలనలో తొలి అడుగు.., ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు వివరించారు. అదే సమయంలో ప్రజల ఇబ్బందులు తెలుసుకొని వారికి అండగా నిలిచేందుకు.. తాము సైతం ప్రజలతోపాటే ఉంటామని ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఉద్ఘాటించారు.

# అంబేద్కర్ గురుకులం ను పట్టించుకోని డీసీఓ

**బద్వేల్ జూలై 2 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేలు పట్టణం లోని మడకలవారిపల్లె అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సరైన భోజనం పెట్టడం లేదు అలాగే సరైన మంచినీరు ఇవ్వడం లేదు సరైన మౌలిక సదుపాయాలు లేవని పరిశీలనకు వెళ్లి మినరల్ వాటర్ మిషన్ గత సంవత్సరం చివర్లో కొత్తది తెచ్చారు.దాదాపు 6 నెలల పైబడి ఆరుబయట సిమెంట్ రోడ్డు మీద ఉంది. అని డీసీఓ గారికి చెబితే ఇంతవరకు కనీసం పాఠశాలను సందర్శించకపోవడం బాధాకరం అని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు పెద్దుళ్ళపల్లి ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోజనం సరిగా లేదు. మినరల్ వాటర్ లేవు. మౌలిక సదుపాయాలు లేవు. మినరల్ వాటర్ కేవలం ఉపాద్యాయులు మాత్రమే వాడుతున్నారు.విద్యార్థులకు ఇవ్వడం లేదు.దానిపైన కూడా ఇంతవరకు పరిశీలన లేకపోవడం దుర్మార్గం.గత సంవత్సరం పనిచేసిన ప్రిన్సిపాల్ ఫర్నీచర్ అమ్ముకున్నారని ఆరోపణ వస్తే దానిపైన విచారణ లేదు. నాడు నేడు పనుల్లో అవినీతి జరిగిందని ఆరోపణ వస్తె దానిపైన విచారణ లేదు. బాలికల గురుకుల పాఠశాల అవరణ లోపలికి మగవాళ్ళకు పర్మిషన్ లేదు అని గత సంవత్సరం ఉన్న ఒకరో ఇద్దరో ఉపాధ్యాయులను బదిలీ చేశారు. అదే పాఠశాలలో ఏళ్ల తరబడి పని చేస్తున్న రమణ,గురివిరెడ్డి,సుమంత్ లు ఏవిధంగా చేస్తున్నారు. వీళ్ళకి వర్తించవా అని ఆయన అన్నారు.ఈ మధ్యకాలంలో అన్ని ప్రభుత్వ శాఖల్లో బదిలీలు జరిగాయి. అయినా వీళ్లకు ఇద్దరికీ బదిలీలు లేకపోవడం వెనుక ఆంతర్యమేమిటి అని ఆయన ప్రశ్నించారు. మొత్తంగా బద్వేలు గురుకుల పాఠశాల లో ఏ సమస్య వచ్చినా జిల్లా అధికారులు స్పందించి, చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యమేమిటనీ,ఇక్కడనుండి అధిక మొత్తంలో కమిషన్లు ముట్టడం వల్లనే జిల్లా అధికారులు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారనీ,జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఇక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది తమదైన శైలిలో విద్యార్థుల ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన వాపోయారు. విద్యాసంవత్సరం మొదట్లోనే ఇలా ఉంటే ఇక సంవత్సర పొడవునా విద్యార్థులు ఇక్కడ ఉన్న ఉపాద్యాయులు మరియు సిబ్బందితో ఇంకెన్ని ఇబ్బందులు ఎదుర్కోవాలో అని ఆయన




విచారం వ్యక్తం చేశారు. కావున జిల్లా కలెక్టర్ గారు విచారణ చేసి వెంటనే విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత డీసీఓ, పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బందిపై చర్యలు తీసుకొని, మూడేళ్లపైబడి అక్కడ పనిచేస్తున్న సిబ్బంది నీ వెంటనే బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో అఖిల భారత యువజన సమాఖ్య కడప జిల్లా సమితి అధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐవైయఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్, బద్వేలు పట్టణ కార్యదర్శి మధు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె జయప్రదం చేద్దాం

**బద్వేల్ జూలై 2 (ప్రజా జ్యోతి న్యూస్)** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు సమ్మెకు భాగస్వామ్యులు అవ్వాలని మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి గారికి సమ్మె నోటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ సమ్మె చేపడుతున్నట్టు తెలిపారు. బిజెపి మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత కార్మిక చట్టాలన్నింటినీ రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొస్తున్నారని, లేబర్ కోడ్లు అమలు చేస్తే కనీసం కార్మికులు తమ సమస్యలపై నిరసన కూడా తెలియజేసే అవకాశం కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిటీష్ కాలం నాటి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మికుల పని గంటలను సైతం పెంచుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక సంఘాల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. 73 షెడ్యూల్లోని కార్మికులు మునిసిపల్ అంగన్వాడి ఆశా తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కాక, ఉద్యోగ భద్రత లేక చిరు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వీరి సమస్యలపై నిరసన తెలుపుకొనే అవకాశం కోల్పోతారని,ఇది ఒక రకంగా దేశంలో



నిర్బంధ నిరంకుశ విధానాలను అవలంభించడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పచెపుతూ ఆదాని అంబానీ వర్గాల వారికి పన్నులు తగ్గిస్తూ కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన మోడీ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జూలై 9న సమ్మె చేపట్టనున్నట్టు తెలిపారు.ఈ సమ్మె జయప్రదానికి జిల్లాలో అన్ని రంగాల కార్మిక వర్గాలను సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాసరాజు, ప్రసాద్, వెంకటరెడ్డి, బాబి, నరసింహులు, దేవ, నరసయ్య, పెంచలయ్య, వై వెంకటరమణ, హరి, శ్రీనివాసులు తదితర కార్మికులు పాల్గొన్నారు,

## బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ' కార్యక్రమం రేపటి నుండి ప్రారంభం..



**పాతపట్నం జూలై ,02 ప్రజా జ్యోతి న్యూస్..** వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పత్రికాముఖంగా మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 'బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ' పేరుతో చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకుతెస్తూ చేపట్టిన కార్యక్రమం రేపు, జులై 03 (గురువారం) నుండి ప్రారంభం కానుంది.ఈ సందర్భంగా, రేపు మధ్యాహ్నం 3:00 గంటలకు శ్రీకాకుళంలోని అరసవల్లి రోడ్ నందు గల సన్రైజ్ హోటల్లో జిల్లా పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి పార్టీ ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, అనుబంధ విభాగ అధ్యక్షులు, వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన క్యూఆర్ కోడ్ను స్కాన్ చేయడం ద్వారా చంద్రబాబు నాయుడు చేసిన మోసాల గురించిన వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు

## కుప్పం పర్యటనకు విచ్చేసిన ఏ.పి.సియం చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



**జూలై 2 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** రెండు రోజుల పర్యటన నిమిత్తం కుప్పానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శాంతి పురం మండలం, కడపల్లెలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సాదర స్వాగతం పలికారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సి.యం. నారా చంద్రబాబు నాయుడుతో కలిసి పాల్గొన్నారు...నిత్య కృషీవలుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని , ఆయన సారథ్యంలో పని చేయడం చాలా ఆనందంగా ఉందని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు.. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన సంస్కరణలు ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారుస్తామని ఎంపీ దగ్గుమళ్ళ అన్నారు.. కుప్పాన్నీ ప్రపంచ చిత్ర పటంలో నిలిపిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో తాను కూడా చిత్తూరు పార్లమెంటు సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు .

## ఆంధ్రప్రదేశ్ ఉమెన్ పోర్ట్ అధ్యక్షులుగా కాకర్ల సరస్వతి నియామకం



**గుంతకల్లు జులై 2 (ప్రజా జ్యోతి):** హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ జాతీయ కమిటీ జాతీయ చైర్మన్ నందం నరసింహ రావు ఆదేశాల మేరకు తాడిపత్రి లో నివాసం ఉంటున్న కాకర్ల సరస్వతిని ఆంధ్ర ప్రదేశ్ ఉమెన్ ఫోర్ట్ అధ్యక్షులు గా మరియు రాయలసీమ 8 జిల్లాలకు ఇన్చార్జిగా కూడా నియమించడం జరిగినది. హెచ్.ఆర్.జె.ఏ హక్కులకు విధేయతగా బాధ్యతలు నిర్వహిస్తానని కాకర్ల సరస్వతి తెలియచేయటం జరిగింది. ఈ సందర్భంగా ఆమెను రాష్ట్ర అధ్యక్షులుగా నియమించినం దుకు జాతీయ అధ్యక్షుడు నందం నరసింహారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సుపరిపాలనలో తొలి అడుగు

**కూటమి పాలనలో సంక్షేమ పథకాలు**



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలంలోని రాంపురం గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి ఆదేశాల మేరకు టిడిపి పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకటరాముడు, మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఆధ్వరంలో ఇంటింటికి ప్రచారం కార్యక్రమం చేపట్టారు ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలలో కూటమి ప్రభుత్వం అధికారం వచ్చి ఏడాది కాలంలో పూర్తి చేసుకున్న సందర్భంగా ఇప్పటివరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కార్యక్రమాలు విజయం సాధించావని తల్లివందనం ఉచిత మహిళకు బస్సు ఫ్రీ రైతు భరోస తదిత కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టిందని రాబోయే కాలంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు దూసుకు వెళ్తారని ప్రతి మహిళకు రైతులకు అలాగే ప్రజలకు అండదండలుగా ఉంటాదని వారన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, బత్తిని వెంకటరాముడు, తిరుపాల్ నాయుడు, మాజీ ఎంపీపీ కొమ్మ వెంకటేష్, ఎద్దులదొడ్డి శ్రీనివాస్ గౌడ్, మై రాములు రాతన, గిరి గట్ల సత్య ప్రకాష్,తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు

# ఏం సాధించారని టిడిపి ఇంటింటికి సుపరిపాలన చేస్తున్నదో సమాధానం చెప్పాలి

సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ డిమాండ్

**బద్వేల్ జూలై 2 (ప్రజా జ్యోతి న్యూస్)** కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో ఘోరంగా విఫలమైందని, ఏడాది పాలనలో ఏం సాధించారని ఇంటింటికి సుపరి పాలన పేరుతో వస్తున్నారో సమాధానం చెప్పాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా నాయకులు సంగటి చంద్రశేఖర్, చంద్ర మోహన్ రాజులు డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం స్థానిక బద్వేల్ పట్టణంలో ని భగత్ సింగ్ నగర్ లో గల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారం సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, మహిళలకు ఉచిత బస్సు, రైతు భరోసా, నిరుద్యోగ భృతి లాంటి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామంటూ హామీ ఇచ్చి నేటికీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గావస్తున్న ఒక్క పింఛను పెంపు తప్ప మిగతా ఏ ఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, ఇప్పటివరకు అమలు చేసిన ఉచిత గ్యాస్ సిలిండర్ సబ్సిడీ మరియు తల్లికి వందనం నిధులు 20 శాతం పైగా అర్హులకు అందలేదన్నమాట వాస్తవం కాదా? సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. నేటికీ 50 సంవత్సరాల దాటిన వారికి ఇస్తామన్న పింఛను పథకం, రైతు భరోసా, నిరుద్యోగ భృతి పథకాలు ఏమాయనో సమాధానం చెప్పగలరా అని వారు ప్రశ్నించారు. మొన్న కడపలో ఘనంగా నిర్వహించిన మహానాడు వేదికగా ఒక వారంలోపే కడప ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభమవుతాయని నేటికీ నెల దాటుతున్నా ఎందుకు ప్రారంభం కాలేదో సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి సభలోను గత ప్రభుత్వ విధి విధానాలు కరెక్టుగా లేవని విమర్శిస్తున్న కూటమి ప్రభుత్వ పెద్దలు నేడు సూపర్ సిక్స్ పథకాల అమలులో కూడా గత ప్రభుత్వ విధానాలనే అవలంబించడం చూస్తుంటే వారికి మీకు పాలనలో తేడా ఏమీ లేదని భావించాల్సిన పరిస్థితి ప్రజల్లో కలుగుతున్నదని వారు విమర్శించారు. సాంఘిక సంక్షేమ పాఠశాలలో సాక్షాత్తు రాష్ట్ర హోం మంత్రికే భోజనంలో బొద్దింక రావడం చూస్తుంటే ఈ ప్రభుత్వానికి పథకాల అమలులో ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థమవుతున్నదని వారు ఘాటుగా విమర్శించారు. సూపర్




సిక్స్ పథకాల పూర్తిస్థాయి అమలు చేసిన తర్వాతే ప్రజల్లోకి రావాలని లేని పక్షంలో ప్రజాగ్రహాన్ని చూడాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు జకరయ్య నియోజకవర్గ నాయకులు రామరాజు, బాబు, విజయరావు, జయరామరాజు విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ అనిల్ ఏరియా నాయకులు శంకర్, బన్నీ పార్టీ పట్టణ నాయకులు గంట మహబూబ్ బాషా, పాండు, పోలయ్య, శాంసన్, గురప్ప తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి..

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్..

**హిరమండలం, జూలై 02 ప్రజా జ్యోతి న్యూస్..** ప్రజలకు రెవిన్యూ సేవలు అందించడంలో నిర్దేశించిన లక్ష్యాలను చిత్తశుద్ధితో సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. హిర మండలం కలట గ్రామంలోని విజయ గార్డెన్స్ కళ్యాణ మండపంలో బుధవారం టెక్కలి డివిజన్ పరిధిలో ఎల్ ఎన్ పేట, హిరమండలం, కొత్తూరు, పాతపట్నం, మెలియాపుట్టి, సారవకోట, టెక్కలి, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన తాసిల్దార్లు, ఉప తాసిల్దార్లు, హెచ్.డి.టీలు, ఆర్ ఎస్ డిటీలు, మండల సర్వేయర్లు, వి.ఆర్.ఓ లతో రెవెన్యూ పరిధిలో ని 25 అంశాలపై డివిజన్ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలాల వారిగా ప్రజా సమస్యల పరిష్కార వినతులు , 22 ఎ నిషేధ భూముల వివరాలు , ఇళ్ల స్థలాల రీ వెరిఫికేషన్, తదితర రెవిన్యూ అంశాల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందించడానికి మొదటి ప్రాధాన్యమివ్వాలన్నారు. సమస్యల పరిష్కార వేదికలో (పీజీ ఆర్ ఎస్) ప్రజల నుండి వచ్చిన వినతులను క్షేత్రస్థాయిలో ఎంత వరకు పరిష్కరించినది, పరిష్కారం చూపవలసినవి మండల గ్రీవెన్స్ మానిటరింగ్ అధికారి ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి రోజు



పర్యవేక్షించాలని ఆదేశించారు. విఆర్వోలు క్షేత్ర స్థాయిలో ఫిర్యాదుదారునికి నోటీస్ అందజేసి సమస్య పరిష్కరించాలని అన్నారు. 22 ఎ నిషేధ భూములను గుర్తించి పరిష్కారానికి నివేదిక అందజేయాలని సూచించారు. 22 ఏ ఎటువంటి కేసులు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. ఇండ్ల స్థలాల రీ వెరిఫికేషన్ ను పక్కాగా పూర్తిచేయాలని, ఇండస్థలాల కొరకు ఎన్ని దరఖాస్తులు పెండింగ్లో ఉన్నవి, అందుబాటులో ఉన్న భూమి వివరాలను సిద్ధం చేయాలని తాసిల్దార్లను ఆదేశించారు. రీ సర్వేలో ల్యాండ్ ఎల్ పి ఎం (ల్యాండ్ పాస్ మ్యాప్) గుర్తించి అవగాహన కల్పించాలన్నారు. రైతుకు భూ హద్దులు నిర్ణయించుకొని ఎల్ పి ఎం లు చేసుకోవడం వలన రైతు సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వర్తిస్తాయని అన్నారు.దీనిపై ఎ డి సర్వే డి ఐ ఓ లకు, గ్రామ, మండల సర్వేయర్లకు స్పష్టమైన సూచనలు




అందించారు. ఏ పి సేవ మీ సేవ లో ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను సూచించారు. రెవెన్యూ అంశాలు సత్వర పరిష్కారానికి క్షేత్ర స్థాయి నుంచి ప్రతీ ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ సహాయ కలెక్టర్ డి.పృధ్వీరాజ్ కుమార్, జిల్లా భూ సర్వే,రికార్డులు నిర్వహణ అధికారి కె .రమేష్,ఆర్డీవో ఎం.కృష్ణ మూర్తి, కె.ఆర్.ఆర్.సి. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, జయదేవి,డివిజన్ స్థాయి అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో జంగిల్ క్లియరెన్స్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి:

మంత్రి అచ్చెన్న నియోజకవర్గంలో రూ. 97 కోట్లతో తాగునీటి సౌకర్యం కోసం చేపడుతున్న పనులపై గ్రామాల వారిగా నివేదిక ఇవ్వండి. క్షేత్ర స్థాయిలో అధికారులు గ్రామాల్లో పర్యటించండి.

**టెక్కలి జూలై 02 ప్రజా జ్యోతి న్యూస్ :** ఉపాధి హామీ నిధులతో ప్రధాన రహదారులకు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం నిమ్మాడ కార్యాలయంలో పలుశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో గ్రామీణ రహదారులు, పంచాయితీరాజ్ శాఖ రహదారులకు ఇరువైపులా పెద్ద ఎత్తున ముళ్ల పొదలు, ఇతర పిచ్చి మొక్కలు పెద్ద ఎత్తున ఉన్నాయని వర్షాకాలంలో పాములు, ఇతర విష జంతువులు సంచరించే అవకాశం ఉన్నందున ప్రజలకు ఇబ్బందులు లేకుండా జంగిల్ క్లియరెన్స్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధానంగా ఏపీవోలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం సాగునీటి సరఫరాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో రూ. 97 కోట్లతో చేపడుతున్న పనులపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. గ్రామాల వారీగా తయారు చేయాలని సూచించారు.తాగునీటి సమస్యలు లేకుండా



చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామాన్ని అధికారులు స్వయంగా పర్యటించి ఆయా గ్రామాల్లో అవసరమైన రహదారులు,డ్రైనేజీ సౌకర్యాలు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు , సుధాకర్, రామకృష్ణ, అంజిత్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.ఇటీవల వ్యవసాశాఖలో బదిలీలు సజావుగా జరిగిన సందర్భంగా మంత్రి కి మర్యాద పూర్వకంగా కలిసి కృతులు తెలిపిన వ్యవసాయ శాఖ అధికరులు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె.అనిత మంత్రి కి కలిసిన వారిలో ఉన్నారు..

# మంచి నీటి సరఫరా పధకం పరిశీలించిన డిపిఓ ఎన్ రామనాథరెడ్డి.

**పాలకొల్లు జులై 2 ప్రజాజ్యోతి న్యూస్ :** పాలకొల్లు మండలం దిగమర్రు గ్రామంలో బుధవారం ఉదయం గం.7.00 లకు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి యన్. రామనాథరెడ్డి(డి పి ఓ ), భీమవరం వారు సందర్శించి ఇంటింటికి సేకరించుచున్న తడి చెత్త,పొడి చెత్త కార్యక్రమం గురించి గ్రామస్తులు నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.తదుపరి గ్రామంలోని పి డబల్యూ స్కీం మంచి నీటి సరఫరా చెరువు మరియు స్కీం ను పరిశీలించి మంచి నీటి సరఫరా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్ వి ఎం షెడ్డు పని తీరు గురించి కూడా వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది.కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ రాపాక నగేష్ కరుణాకర్ డిప్యూటీ ఎంపీడీఓ మూర్తి బాబు,పంచాయతీ కార్యదర్శి డి. శ్రీనివాస్, సచివాలయం సిబ్బంది,మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ జయ వర్ధన్ రెడ్డి సేవలు అమోఘం



**గుంతకల్లు జూలై 3 (ప్రజా జ్యోతి):** డాక్టర్ జయవర్ధన్ రెడ్డి సేవలు అమోఘమని జన విజ్ఞాన వేదిక నాయకులు అన్నారు.బుధవారం జనవిజ్ఞా న వేదిక ఆధ్వర్యంలో డాక్టర్స్ డే కార్యక్రమాన్ని స్థానిక వేద హాస్పిటల్ నందు నిర్వహించ డం జరిగింది.ఆస్పత్రి ప్రముఖ వైద్యులు జయ వర్ధన్ రెడ్డి ని జనవిజ్ఞాన వేదిక నాయకులు సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం కొరకు తన దగ్గరకు వచ్చే వ్యాధిగ్రస్తులకు తక్కువ ఖర్చు తో మెరుగైన వైద్యాన్ని అంది స్తూ విశిష్ట సేవల అందిస్తున్నా రని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్,విశ్రాంత విద్యుత్ ఉద్యోగి చంద్రశేఖర్, పాండురంగ,మహబూబ్ బాషా,అస్లాం,లక్ష్మీప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పులికొండలో కూటమిపాలనలో సంక్షేమ పథకాలు తొలి అడుగు అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన

పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్, టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్క రెడ్డి



**ప్రజా జ్యోతి పత్తికొండ...**పత్తికొండ మండలం పులికొండ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్, టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కరెడ్డి బుధవారం ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని వెలసిన శ్రీ రంగనాథ స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్, తల్లికి వందనం, దీపం పథకం, మెగా డీఎస్సీ, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రాబోయే రోజుల్లో గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిని లోకనాథ్,రామానాయుడు, మండల కన్వీనర్ కడవల సుధాకర్, ప్రమోద్ రెడ్డి, తిమ్మయ్య చౌదరి, రంగప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.


## సిపిఐ నూతన మండల శాఖ ఏర్పాటు

అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలని: వీరభద్ర స్వామి



**గుంతకల్లు జూలై 3 (ప్రజా జ్యోతి):** బుధవారం సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో పాత కొత్త చెరువు గ్రామంలో సిపిఐ నూతన మండల శాఖ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పి.రాము రాయల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి,సిపిఐ పార్టీ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి మహేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర,మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలని, రైతులంద రికీ 90% సబ్సిడీతో ఎరువులు విత్తనాలు వ్యవసాయ పరికరా లు ఇవ్వాలని, అదేవిధంగా గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించింది వాటిని మెరుగు పరచాలని,అదేవిధంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపట్టడం ద్వారా పాత కొత్త చెరువు,వైటీ చెరువులకు 0.0 6 టిఎంసిల నీరు సిపిఐ పార్టీ పేరు మీదుగా జీవో రిలీజ్ చేయడం జరిగింది.ఆ నీటి ద్వారా మత్స్యకారులు ఉపాధి పొందుతున్నారు,పాత కొత్త చెరువు వైటీ చెరువు రైతులు ఆ నీటి ద్వారా పంటలు పండి స్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన పేదలందరికీ మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలి. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షలు ఇవ్వాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు సురేష్,మల్లయ్య, శంకరప్ప,రమేష్,నబి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాత కొత్త చెరువు నూతన శాఖ సెక్రెటరీగా జగన్ రెడ్డిని,శాఖ సహాయ కార్యద ర్శులుగా కల్మడి, సూరి కమిటీ మెంబర్లను ఎన్నుకోవడం జరిగింది.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 50 మందికి అల్పాహారం పంపిణీ



**గుంతకల్లు జులై 3 (ప్రజా జ్యోతి):** రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలో భాగంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు సుధీర్ కార్వా, కార్యదర్శి రవికుమార్ బుధవారం స్థానిక రైల్వే గ్రౌండ్ వినాయక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొదటి సేవా కార్యక్రమంలో భాగంగా అల్పాహారము సుమారుగా 50 మందికి పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రొటేరియన్లు పాల్గొని విజయవంతం చేశారు.

# కూటమి తోనే సుపరిపాలన

## ఏడాది అభివృద్ధి , సంక్షేమాన్ని ప్రజలకు తెలిపేందుకు తొలి అడుగు

## ధర్మపురం గ్రామంలో సందడిగా తొలి అడుగు కార్యక్రమం

## ఎమ్మెల్యే కూన రవికుమార్ కు బ్రహ్మరథం పట్టిన మహిళలు

## కర పత్రాలను పంచుతూ ప్రజల అభిప్రాయాల సేకరణ











**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** రాష్ట్రంలో సుపరిపాలన కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి. యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పొందూరు మండలం దార్మాపురం గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని చేపట్టారు. సందడి వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు ఎమ్మెల్యే కూన రవికుమార్ కు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా నాయకులు ,కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్ళి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి , సంక్షేమం కార్యక్రమాలను ప్రజలకు వివరించి ,వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రాష్ట్రంలో అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ఏడాది పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న ఆంధ్ర రాష్ట్రానికి రాజధానిని నిర్మించాలనే ధ్యేయంతో అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజధాని నిర్మాణం పై ప్రత్యేక శ్రద్ధ వహించిన నాయకుడు మన చంద్రబాబు నాయుడు అని కొనియాడారు . గత ప్రభుత్వ హయంలో అప్పుల ఊబిలో చిక్కుకుని అస్తవ్యస్తమైన మన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టే విధంగా కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందన్నారు. సమపాలలో అభివృద్ధి సంక్షేమాన్ని ముందుకు తీసుకువెళ్తూ ఏ రాష్ట్రంలో లేని విధంగా వివిధ పథకాలను అమలు చేస్తూ వినూత్న సంస్కరణలను చేపడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలను పొందుతుందన్నారు. నవ్యాంధ్ర ప్రదేశ్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వ పై వైసిపి చేస్తున్న అసత్య ప్రచారాలను ,బూటకపు మాటలను ప్రజలు నమ్మి.మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ మాజీ ఏ.ఎం.సి చైర్మెన్ అన్నెపు రాము , ఎంపీటీసీ అన్నెపు లక్ష్మీ కుమారి ,జిల్లా పార్టీ కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , చింతాడ వాసుదేవ రావు ,టి.ఎన్.ఎస్.ఎఫ్ ప్రధాన కార్యదర్శి గురాల సుమంత్ , మొదలవలస మురళీ , వైస్ ప్రెసిడెంట్ అన్నెపు రాము , మాజీ వైస్ ప్రెసిడెంట్ పేడాడ అప్పన్న ,కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

# ఏడాది పాలనలో అభివృద్ధి సంక్షేమంలో ముందంజలో ఉన్నాం.

ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నాం.

సుపరిపాలనలో తొలి అడుగు సభలో మంత్రి

నిమ్మల రామా నాయుడు.






**పాలకొల్లు ప్రజా జ్యోతి రిపోర్టర్ (కొట్టి రామం) జూలై 2.** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుండకపోయినా కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు నాయకులు నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పాలకొల్లు లయన్స్ కమ్యూనిటీ హాలు నందు సోమవారం రాత్రి జరిగిన పాలకొల్లు నియోజకవర్గస్థాయి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం శిక్షణ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు తెలుగుదేశం పార్టీ ఆదేశాను సారం నియోజకవర్గంలో చేపట్టే ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు బూత్ కన్వీనర్లు యువత కన్వీనర్లు సేవా మిత్ర, సాధికార మిత్రలు గ్రామ కమిటీ నాయకులతో కలిసి కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను అభివృద్ధిని సంక్షేమాన్ని ఇంటింటికి తెలియజేసే విధంగా రూపకల్పన చేసిన తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రజల ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ఆయా కుటుంబాలలోని సమస్యలను అడిగి నమోదు చెయ్యాలన్నారు. పాలకొల్లు నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాల్లోనూ కమిటీల నియమాకాలలోనూ సభ్యత్వాలు సేకరణ లోను అన్నిటా ముందంజలో ఉందని ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలోను నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం చంద్రబాబు కష్టంతో పవన్ కళ్యాణ్ తోడుతో ప్రధానమంత్రి మోడీ సహకారంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వం చెయ్యని అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే చేసిందన్నారు. ఎక్కడికక్కడ రోడ్ల నిర్మాణం చేపట్టామని గ్రామాలలో సిసి రోడ్లు నిర్మిస్తున్నామని తల్లికి వందనం అందరు పిల్లలకు అందజేయడం జరిగిందని వైసిపి ప్రజావేదికకు కూలగొట్టిందని మూడు రాజధానులు అన్నారని జరగలేదని టిడిపి కూటమి ప్రభుత్వం అమరావతి రాజధానిగా శరవేగంగా నిర్మాణం చేస్తున్నదని అన్నారు. పోలవరాన్ని నిర్మాణం పనులు చురుగ్గా వైసిపి హయాంలో కాలువలు బాగు చేయలేదని తాము కాలువలు తవ్వటమే కాకుండా ఏటి గట్లు పటి ష్టపరిచామని రైతులకు ధాన్యం సొమ్ము నాలుగు రోజుల్లో వేసామని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు వెనుకకు వెళ్ళిపోయాయని మంత్రి లోకేష్, కృషితో పరిశ్రమలు తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయని అన్నారు నియోజకవర్గంలో కనకాయలంక బ్రిడ్జి మంజూరు చేసామని దమ్మయ్య కోడు పనులు జరుగుతున్నాయని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి పనులు జరుగుతున్నాయనిమంత్రి తెలిపారు. టిడ్కో ఇళ్ల వారి సౌకర్యంకు కాలువపై వంతెన నిర్మాణం చేపట్టామని, కాలువ వద్ద రేవు కట్టామని బస్సు షెల్టర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఎంతో కష్టమైన జలవనరుల శాఖ ను చంద్రబాబునాయుడు తనమీద నమ్మకంతో అప్పగించగా ప్రభుత్వం గౌరవాన్ని నియోజకవర్గ ప్రజల గౌరవాన్ని పెంచే విధంగా పనిచేస్తున్నానని అన్నారు. పాలకొల్లులో అసంపూర్తిగా ఉన్న కైలాస వనం అబ్దుల్ కలాం పార్క్ ఎన్టీఆర్ కళా క్షేత్రం ప్రాంగణం పనులు పూర్తి చేస్తున్నామని మంత్రినిమ్మల తెలిపారు. పాలకొల్లుకు 230 కె.వి సబ్ స్టేషన్ ను మంజూరు చేయడం జరిగిందని అన్నారు తాను మంత్రిగా రాజధాని లోను, ప్రాజెక్టుల దగ్గరకు పర్యటనకు వెళ్ళినా నియోజకవర్గ ప్రజల గురించి ఆలోచిస్తూ ఉంటానన్నారు. తనను మూడు సార్లు గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు సమస్యలు తీర్చడానికి ప్రాధాన్యత ఇస్తున్నాని అన్నారు. మంత్రిగా బాధ్యత వహిస్తున్నందున కార్యకర్తలకు సమయానికి అందుబాటులో లేకపోయినా నాయకులు పిలిచే కార్యక్రమాలకు సమయాభావం వల్ల హాజరు కాకపోయినా అన్యధా భావించవద్దని అన్నారు కార్యకర్తల నాయకుల సమస్యలను పరిష్కరించడానికి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన యంత్రాంగం సమస్యలు అన్నిటిని తన దృష్టికి తెస్తున్నారని ఎప్పటికప్పుడు సంబంధిత శాఖలకు పంపి పరిష్కరించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ సమావేశంలో పాలకొల్లు పట్టణం మండలం యలమంచిలి పోడూరు మండలాల టిడిపి కమిటీలు అనుబంధ కమిటీలను మంత్రి ప్రకటించారు. మండల కమిటీలకు ఎన్నికైన వారిని మంత్రి నిమ్మల అభినందించారు.మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ టీడీపీ నాయకులు జి వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి బాబు పీతల శ్రీనివాస్ కర్నెని గౌరునాయుడు, కర్నెని రోజారమణి కోడి విజయభాస్కర్ మామిడిశెట్టి పెద్దిరాజు జి సూర్యనారాయణ రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంది

:ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం





**గుంతకల్లు జులై 2 (ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుంతకల్లు మండలం కసాపురం గ్రామం నందు బుధవారం సుపరిపాలనకు ఏడాది కార్యక్రమం నిర్వహించ డం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మొదటగా కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కసాపురం గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రజలకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలం నుండి ప్రజలకు చేసిన మంచిని అభివృద్ధి కార్యకక్రమాలను ప్రజలకు వివరించారు, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నిన్నిటిని ఒక్కోటిగా నెరవేరుస్తూ వస్తున్నారని,అవ్వ తాతలకు 4000పెన్షన్, మహిళలకు సంవత్సరానికి 3గ్యాస్ సిలిండర్లు, ముక్యంగా సూపర్ సిక్స్ లో అతి ముఖ్యమైనది తల్లికి వందనం ఇంటిలో ఎంతమంది పిల్లలు బడికి వెళ్లే వారందరికీ తల్లికి వందనం అమలు చేసారు.ఇంతకు ముందు ప్రభుత్వం అమ్మ ఒడి పేరుతో ఇంట్లో ఒకరికి మాత్రమే డబ్బులు ఇచ్చేవారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది కి డబ్బులు ఇచ్చి పేద కుటుంబాలకు ఎంతో మంచి చేసారని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. అలాగే చెత్త పన్ను ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ లను రద్దు చేశారని,త్వరలోనే రైతన్నలకు సాయంగా అన్నదాత సుఖీభవ పథకం కూడా అమలు చేస్తారని, ఇంక మిగిలిన హామీలు కూడా త్వరలోనే నెరవేర్చి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తన చిత్త శుద్ధిని నిరూపించుకుంటారని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు. ఇచ్చిన మాట ప్రకారం 4000 రూపాయలు పింఛన్ ఇచ్చి మాకు పెద్ద కొడుకుగా ఆదుకుంటున్నారని వృద్దులు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో గుంతకల్లు మండల మరియు పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు, తెలుగుదేశం కుటుంబ సభ్యులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాయిదా హామీలపై చర్చకు వేదికైన వైఎస్ఆర్సిపి బాపట్ల సమావేశం




**బాపట్ల జూలై 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయం ఓ వినూత్న రాజకీయ పోరాటానికి వేదికైంది. టీడీపీ హామీల వెనుక దాగిన వాస్తవాలను బహిర్గతం చేస్తూ ఇంటింటికి వంచన రికాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం వైఎస్ఆర్సిపి నిర్వహించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రీజనల్ కో-ఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి, బాపట్ల పార్లమెంట్ పరిశీలకులు తూమాటి మాధవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ,టీడీపీ హామీలు ప్రజలతో నాటకం, జగన్ హామీలు పరిపాలనకు ప్రామాణిక ముద్ర అని అన్నారు. వై.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇద్దరు ముఖ్యమంత్రుల మధ్య తేడా ఏంటో ప్రజలు తెలుసుకున్నారు. ఒకరు మాట నిలబెట్టుకున్న నాయకుడు, మరొకరు మాటలతో మోసం చేసిన నేత. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కావొచ్చినా, ఒక్క హామీ నెరవేర్చలేదు. ఇప్పుడు వాళ్ల నిజాల చిత్తును ఇంటింటికీ తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని,సుబ్బారెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో యువజన విభాగం రీజనల్ కో-ఆర్డినేటర్ కళ్లం హరికృష్ణారెడ్డి నేతృత్వంలో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా కూటమి మేనిఫెస్టోలోని హామీలను, అవి అమలులో ఉన్న స్థితిని చూపిస్తూ కార్యకర్తలకు అవగాహన కల్పించారు.ప్రజలు వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసిన నాయకుడు జగన్ అని పలువురు వక్తలు అభిప్రాయపడగా, టీడీపీ వాగ్దానాలన్నీ మాటల మాయ, వాస్తవాల్లో శూన్యం అని మరోవైపు నాయకులు విమర్శల వర్షం కురిపించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున, కోన రఘుపతి, కరణం వెంకటేష్, గాదె మధుసూదన్ రెడ్డి, ఈవూరి గణేష్, వరికూటి అశోక్ బాబు, హనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బాల నరసింహులు



**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలి పోలీస్టేషన్లో ఎస్సైగా బుధవారం రాత్రి బాల నర్సింలు బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేస్తున్న ఎస్సై కృష్ణమూర్తి క్రిష్ణగిరికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో బాల నరసింహులను తుగ్గలి ఎస్సైగా ఉన్నతాధికారులు నియమించడంతో తుగ్గలి ఎస్ఐగా బాల నరసింహులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ,అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## వైసీపీ ఆర్ టీ ఐ వింగ్ జిల్లా ఉపాధ్యక్షులుగా కొట్టాల రాజు



**గుంతకల్లు/ఆలూరు జూలై 3 (ప్రజా జ్యోతి):**వైసిపి రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ విభాగం కర్నూలు జిల్లా ఉపాధ్యక్షు లుగా ఆలూరు కు చెందిన కొట్టాల రాజు ను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. కొట్టాల రాజు విలేకరిగా పని చేసిన అనుభవం తో పార్టీ లో ఆయన సేవలను గుర్తించిన ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి జిల్లా స్థాయిలో అవకాశం కల్పించారు.ఈ సందర్భంగా ఆర్టిఐ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కొట్టాల రాజు మాట్లా డుతూ ప్రభుత్వ శాఖల్లో జరుగుతున్న అవినీతి అక్రమా లను ఆర్ టి ఐ యాక్ట్ ద్వారా వెలికితీసి ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు. తనకు అవకాశం కల్పించిన వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి,ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షికి,జిల్లా అధ్యక్షులు ఎస్.వి మోహన్ రెడ్డి కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## బాపట్లలో సుపరిపాలనలో తొలి అడుగు ప్రచార కార్యక్రమం

పాల్గొన్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



**బాపట్ల జూలై 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పూర్తయిన నేపథ్యంలో బాపట్ల పట్టణంలోని 9 -11వ వార్డుల లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ప్రజల చెంతకు వెళ్లి గత ఏడాది కాలంలో ప్రభుత్వం తీసుకున్న సంక్షేమ, అభివృద్ధి చర్యలను వివరించిన ఎమ్మెల్యే, రాబోయే రోజుల్లో చేపట్టబోయే ప్రజా ప్రయోజనాల కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ప్రతి వర్గానికి మేలు చేసేలా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. అందరూ ఈ ప్రయాణంలో భాగస్వాములు కావాలి ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖరబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సామిరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షుడు ధార అశోక్, యూనిటీ ఇన్ ఛార్జ్ కొల్లూరి వెంకట్రావు మరియు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రజలతో నేరుగా ముఖాముఖి మాట్లాడుతూ, వారి అభిప్రాయాలు తెలుసుకుంటూ, మంచి పాలనకై తీసుకుంటున్న చర్యలపై వివరాలు ఇవ్వడం ద్వారా కార్యక్రమం ప్రజల్లో సానుకూల స్పందనను తెచ్చిందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలియజేశారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com